ప్రణయకుసుమము

దీపాల పిచ్చయ్యాశాస్త్రి

కృతము

ఆంధ్రజనని ముద్రాలయమున

ముద్రితము

౧౯౨౨

వెల ౧౨ అణాలు

పీఠిక

ఈ గ్రంథమును రచించిన బ్రహ్మశ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రిగారు ఆంధ్రలోకమునకుఁ గ్రొత్తవారు కారు. వీరీవఱకు దేశమునఁ బ్రచారము సల్పి తాటాకుఁ బొత్తంపు గనులలోను, రసజ్ఞజన స్మృతి పేటికలలోను, నడఁగియున్న చాటుపద్యరత్నములఁ బెక్కింటి వెల్వరించి కూర్చి యాంధ్ర భారతి కమూల్యమైన కంఠహారము నర్పించినవారు. 'భక్తకల్పద్రుమము', 'కాలము', 'భారతి', 'సువర్ణమేఖల', యనుపేర వీరింతదనుక నాలుగు పద్యకృతుల వ్రాసియున్నారు. అందాద్యములు రెండును శతకములు. కడమవి కల్పితకథలు. కల్పద్రుమమున నొదవి, కాలమునఁ గొనసాగి, భారతిరచనమునఁ జిగిర్చిన వీరి కవితాలత యీప్రణయకుసుమమునఁ బుష్పించినదని చెప్పవలసియున్నది.

ఈ కృతిలోని యితివృత్తము క్రొత్తది కాదు. భర్తృహరి నిర్వేదనాటకములోనిదే. అందలి భానుమతియే యిందలి మల్లిక. అందలి భర్తృహరియే యిందలి వసంతుఁడు. అందలి గోరక్షనాథుఁడే యిందలి తపోధనుఁడు. కథానాయికల

పునరుజ్జీవనములు రెంటను సమానములే. కాని కథాపర్యవసానములు మాత్రము భిన్నములు. నిర్వేదనాటకములో భర్తృహరి పునరుజ్జీవితయైన భానుమతితోడి కాంపురమొల్లక గోరక్షనాథుని వలెం దానును నివృత్తసంసారుండగును. ఈకృతిలో వసంతుండు జ్ఞానమును బొరసి, సంసారము మోక్షప్రతిబంధకము గాదని మల్లికను గైకొని, మైథిలుండగు జనకునివలెం గుటుంబభోగముల ననుభవించును. జ్ఞానులు సంసరింతురా యను విషయము వేదాంతశాస్త్రమునకుం జేరినది. ఇటం దద్విమర్శనము మన కనవసరము. కాని తుల్యారంభములు గల కథలు భిన్నపర్యవసానము లగుట యేల యనుట మాత్రము మన మరయవలసియున్నది. నిర్వేదనాటకము ప్రబోధపరము. దానికి 'భర్తృహరి ప్రబోధ' మని కూడ నామాంతరము కలదు. జ్ఞానపూర్వక మగు వైరాగ్యమును స్థాపించుటయందే కవి కందుం దాత్పర్యము. ఈ కృతి యట్టిది గాదు. ఇది ప్రణయతత్త్వనిరూపణైకపరము. ఇందు మల్లికామరణముతోడనే ప్రణయముయొక్క సారము ప్రకాశితమైనది. పాతివ్రత్యముయొక్క పరమోచ్చపదవి ప్రతిష్ఠితమైనది. ఇంకం దక్కుంగలకథాభాగ మేల యన నది యిష్టరససిద్ధికొఱకు. శిష్టజనప్రీతికొఱకు. కావ్యమునకు మంగళాంతత్వమొదవుకొఱకు. మల్లిక బ్రతికి వసంతునితోం గూడుకున్నం

బరితృజనహృదయములు పల్లవించునా? అకలంకమైన శృంగారముతో నారబ్ధమైన ప్రణయమునకు అనురూపపూర్తి సంఘటిల్లునా? ఇట్టి యభిప్రాయముచేతనే, ప్రబోధనాటకములో న్యుత్తరార్థమునఁ బ్రపంచితమైన విషయదోషదర్శనము సంక్షేపించి శాస్త్రిగారు ఈకృతిలో మల్లికావసంతుల పునస్సమాగమమును వర్ణించిరని నేను దలంచుచున్నాను. ప్రబోధకృతిలోని రసము శాంతము. ఇందుఁదోఁచునది కరుణ(విప్రలంభ)మే.

హరిహరోపాధ్యాయుని కృతివలెనిది దృశ్యప్రబంధము కాదు, కవి కథాంతరన్యాసములకును, వర్ణనలకును, విపులమైన యవకాశము దొరకినది. ఆ యవకాశమును గవి మిక్కిలి చక్కఁగా వినియోగించుకొనె ననుట యతిశయోక్తి కాదు.

ప్రథమపరిచ్ఛేదములోని దివసావసానవర్ణనము, ద్వితీయమునలి సూర్యోదయవర్ణనము, తృతీయమున మల్లికావసంతవిలాపవర్ణనము - ఇట్టివి యీ తెగకుఁ జేరినవి. ఈ వర్ణనములు పరిమితములై కథాసరణికి భంగకరములుగాక ఉద్దీపకములై, యొప్పారుచున్నవి. వర్ణనలవలెనే, సంభాషణలును, ఎక్కడనో తెచ్చిపెట్టుకొన్నవిగాఁ దోఁపక సాధ్యమగునంతవఱకు సందర్భశుద్ధి కలిగి హృదయంగమములుగా నున్నవి. సంధ్యాసమయమునఁ బద్మినికిఁ గలిగిన యనువిరహమును నుల్లేఖ నున

పిల్లఁగా, వసంతుఁడు సంయోగ వియోగములు సహజము లని తెలిపి,

> గీ. 'పద్మినికి సూర్యునకె కాదు పడఁతి! కలువ
> కన్నెకును జంద్రునకు నంత గాదె, మఱియుఁ
> దలఁపఁగా మల్లికావసంతులకు నంత
> గాదె, జగమంతకును నంత గాదె కడకు'.

అని సామాన్యమును జెప్పుచోటఁ గుందకుసుమాకర పరముగా నతనిచేఁ గవి మల్లికావసంతుల ప్రస్తావమే సేయించుటయుఁ, దదీయానురూప దాంపత్య సుఖాతిశయ ముగ్గడించుచు 'భావ్యర్థమెవ్వఁడెఱుంగు'నని సందియము వెలయించుటయు, మల్లికాభవనమున 'లక్ష్మీకటాక్షము' 'తాండవమాడు' చున్న దని పలికి వెనువెంట భోగాస్థైర్య వర్ణనమున కుపక్రమించుటయు - ఇట్టివి యింకను గొన్ని సూచ్యార్థ సూచకములై కావ్యశిల్పమునఁ గవి చూపిన జాగరూకతను వెల్లడించుచున్నవి. ధారాశుద్ధి వలనఁ బద్యములన్నియు హృద్యములుగా నున్నను కథాపురుషులలో ముఖ్యులైన మువ్వుర సంభాషణముల నుండి రుచిరతరములైన మూఁడు గీతములమాత్ర మిందు దాహరించుచున్నాఁడను.

ప్రేమతత్త్వ మభివర్ణించుచు మల్లిక:—

> గీ. "సంజఁ బ్రియుఁబాసి శోకించు చక్రవాకి
> తియ్యని యెలుంగునం దోఁచు తేటపలుకు

లక్ష్యమో నాథ! ప్రేమ తత్త్వార్థబోధ
సూత్రములుగావె? మృదుమనస్కులకుఁ దలఁప".

వసంతుని విలాపములో:—

గీ॥ "పరమకల్యాణి! నీ పుణ్యపద పరాగ
మెనసి సోఁకిన యంతనే తనరుఁదాన
కదలి వ్రీలదె నాకంబు గవనితలుపు
పేర్మి నెదురురాఁ దెఱగంటి పేరఁటాండ్రు."

తపోధనుఁడు చేసిన బోధలో.—

గీ॥ "మృణ్మయం బని నిరసించె కేటికోయి
ప్రేమతత్త్వంబు నెఱుఁగని పిన్నవాఁడ!
మృణ్మయం బైన, కాక హిరణ్మయంబె
యైన, వెలసమమే ప్రణయాపణమున."

'పురంధ్రీణాం చిత్తం కుసుమసుకుమారం హి భవతి' యను భవభూతి వాక్యమునకును, 'ఆశాబంధః కుసుమసదృశం ప్రాయశో హ్యంగనానాం। సద్యః పాతి ప్రణయిహృదయం విప్రయోగే రుణద్ధి' యను కాళిదాసు నాశయమునకును 'కుసుమములకన్న నొకవేళఁ గోమలములు' అని స్త్రీల చిత్తమును గూర్చి చెప్పిన శ్రీనాథుని నుడికారమునకును ఈమల్లికా చరితము తార్కాణముగా నున్నది. శాస్త్రచోదిత మని భర్తృచితాగ్ని నపేక్షించిన ధర్మపత్ని యాచరణము లోక పూజ్యమే. కాని, సద్యస్సముత్పన్న వియోగాగ్నిలోఁ వ్రాఁగిన

సాధ్వీమణిప్రభావము అతిలోకము. ఈతారతమ్య మీ ప్రబంధమున నెంతయుఁ జక్కఁగాఁ బ్రదర్శింపఁబడినది.

ఈ దివ్యప్రసవార్చనమున సుప్రసన్నయై ఆంధ్రవాగ్దేవి కృతికర్తృకృతిభర్తలను ఇతోఽధికయశస్సంపదల నోలలార్చుఁగాత.

నెల్లూరు
1-4-1922

దుర్భా సుబ్రహ్మణ్యశర్మ,
ఆంధ్రభాషోపన్యాసకులు,
కళాశాల, నెల్లూరు.

శ్రీ

ప్రణయకుసుమము.

ఆశీర్వాదకము.

శ్రీ కల్యాణ గుణుండు, వైనతశిర
శ్శృంగార భూషాయుతా
స్తోక శ్రీకరపదాంబుజద్వయుండు, శ్రీ
శుం, డాయురారోగ్యసు
శ్లోక శ్రీయుతుఁగా నిరంతరముఁ బ్రో
చుంగావుతన్ దాసనీ
క్షేకారంభకునిం గృతీశ్వరుని మా.
“అష్టాదసిద్ధేశ్వరున్”.

గీ. తనదు పుట్టిల్లు సిద్ధరత్నముల ప్రోక,
భర్త లోకైక భర్త, అపత్య మఖిల
సృష్టికర్తగఁ దగు కల్మిచెలువ కలుము
లిచ్చుఁగావుత సతముఁ గృతీశ్వరునకు

శా. కామం బింతయు నాకులేదనుచు,బింకాల్ పల్కుటో ర్తఁ, జగత్ । స్తోమం బచ్చెరువంద నా పయి నెటో చుట్టాలుప క్కాలు తఁ । ప్రేమింపంగఁ గుటుంబియై సుతుల నర్థింగ న్న శ్రీ శంకరుం । డోముంగాతఁ గృపఁ గృతీశ్వరునిభా గ్యోపేతుఁగా నెప్పుడున్

సీ. కొండమసింగము నెక్కి కులికెడు నెఱజాణ
అచలాధిపతియింటి యాఁడుబిడ్డ
మగని యర్ధాంగంబుఁ దెగఁగొన్న జగజంత
మూఁడు త్రోవల పూవుఁబోఁడి సవతి
గణనాథుఁ గడుపారఁ గాంచిన యిల్లాలు
భక్తులపాలికల్పద్రుమంబు
సంతతోరు కదంబ కాంతార వాసిని
దైతేయ కాంతార దావహేతి

గీ. పాలితాఖిల విబుధలోకాళి కాళి
పరమకల్యాణి, సత్కృపాపరత నిరత
నిస్సమైశ్వర్య ధైర్య యశస్సమృద్ధి
వృద్ధిఁగనఁ బ్రోచు నడ్డాడ సిద్ధశర్మ

వ. తనుజులఁ బ్రోవ నాపని, యథావిధి వాగ్విదులం బొనర్ప నీ
పని, యను నేమ మొప్పఁగఁ బ్రపంచకుటుంబభారంబుఁ
దాల్చుగాం । చనజఠరుండు, తత్సతియు, సారదయామతు
లై చిరాయువుల్ । మునుకొని వాగ్విభూతి నిడి ప్రోతురు
గాతఁ గృతీశు నెప్పుడున్

చ. కవివదనాంబుజమ్ము లను కమ్మని వాగమృతంపు బుగ్గలన్
బ్రవిమలనవ్యకావ్యరసవాహినులన్ వెడలించి, ప్రాజ్ఞచి
త్తవిపుల, భావసస్యము సతంబు ఫలింపఁగజేయు తల్లిస
న్నవికల సత్కటాక్ష కలనాదృతి వాణియనుగ్రహించుతన్

గీ. పేరు వెనకయ్య యయ్యును వేల్పుగమికి
ముందు పూజలుగొను పెనుబొజ్జసామి
భక్తి నీ కృతిముఖమునఁ బ్రస్తుతింతు
వారక యవిఘ్నశోభనావాప్తి కొఱకు.

చ. వితతకవిత్వతత్త్వపదవీపదవీయ ఉదాత్త కీర్తి
ర్భృతికవి వేంకటేశకవి పండితులన్ గురులన్ దలంచి, స
త్కృతిరచనా చమత్కృతి సుధీనుతధీవిలసత్పురాతనా
ద్యతనకవీంద్రవాగ్విభుతకంజలిఁ జేసెద వాగ్విశుద్ధికిన్

గీ. ప్రౌఢదీర్ఘసమాసగుంభనపటిష్ఠ
ఫణితి కొందఱికిష్టము, వలపుఁ జవులఁ
గులుకు పలుకులయెడఁ బ్రేమ కొందఱికిని
సమయ మెఱిఁగిన రెంటను సమ్మతములె-

ఉ. ఇంచుకయుం గవిత్వమననేమొయెఱుంగనియడ్డెయుంగృతిం
గాంచి, హసించు,దిద్దుఁ, బలుగాకులుతన్గొనియాడనట్టిచో
గొంచెము, గొప్ప, నేర్చుకొని, కుత్సితబుద్ధిఁ గవీశనిర్మితో
దంచితకావ్యముం జెనకు నాతనిఁ గాకవి ఁదిట్టనేటికిన్

క. గుణికిం గుణ మగపడు, నవ
గుణికిం గృతి నవగుణంబె గురుతుగఁ దోఁచుం
గణఁక . ముకురమున ముఖ ల
క్షణములు నెవ్వారివట్ల కన్పడులీలన్

గీ. మధురరసపూర్ణసుకృతిసుమంబు రసిక
బంభరముఁ దన్పుఁగాని, దుర్వార దుర్వి
దగ్ధవాదిశ్మశానగృధ్రంబుఁ దనుప
నేర్చునే? యోర్చునే? దాని నిష్ఠురతకు

అవతారిక.

క. ఏదే నొకకృతిఁ గూర్పఁగ
మోదం బిగుర్కొత్తఁగా నపూర్వకథా సం
పాదనమతినై వెదకుచు
నే దినములు పుచ్చుచుంట నెఱిఁగిన కతనన్

క. మన్మిత్రుఁడు, పాత్రుఁడు, ధీ
మన్మాన్యుఁడు, సుకవితాభిమానియును సుధా
రోన్మనుఁడు, సిద్ధశర్మన
ను స్మస్నసఁ గాంచిపలికె నూల్కొను ప్రేమన్

క. దీపాల వంశ వరమణి
దీపాయిత! మృదులమధురదివ్యకవితా
వ్యాపార! రసికతాపద
వీపారగవాగ్విలాస! పిచ్చయ శాస్త్రీ!

సీ. కూర్చితి విడుములకోర్చి యింతకుమును
పల చాటుపద్యరత్నాకరంబు
రచియించితివి భక్తిరస ముట్టిపడునట్లు
ప్రౌఢిమై భక్త కల్పద్రుమంబు
విరచించితివి చాటు వృత్తమ్ము విప్పి యు
ల్లారు ముద్దుగ మొన్న భారతి కృతి
చేర్చితి వొగి సుభాషితసుధాలహరి భా
షావధూటి కొక భూషణముగాఁగ

గీ. ఆశుకవితావధాన విద్యావినోద
బంధురుండవు, ప్రౌఢప్రబంధపఠన
దక్షుఁడవు, మాకు హితుఁడవుదాత్తమతివి
సరవిఁ దీర్పుము నా యభీష్టమ్ముకంటు.

గీ. ఇచ్చితివి నాకుఁ నొక రెండు కృతుల సంక
తముగ మున్నె యొసఁగల దీప్సితమ్ము మఱియు
నొక్క సత్కృతిఁగైకొన నొసఁర మామ
కీస జననీ జనకుల కంకితము గాఁగ.

వ. కావున.

క. సాధ్వీచరితగ నొకకృతి
మాధ్వీకరసప్రసారమంజువచస్కన్
సాధ్వభినంద్యను నొసఁగుముఁ
పృథ్విని మద్వంశగరిమ పెంపు వహింపన్.

వ. అని కోరుటయుఁ బ్రబంధరచనాసముద్యోగినై యున్న నాకు సుహృదభీప్సితంబు మఱింత చేయూఁత నొసఁగ "నేకాక్రియాద్వ్యర్థకరీబభూవ" యను న్యాయమునకుఁ దార్కాణగా నేనీచిఱుతక కృతిరచియింప సమకట్టితి.

క. అరుదగు నీకృతి మాతృక
హరిహరకవిరచిత "భర్తృహరి నిర్వే" దో
త్తర కృతియగు నై సరస
స్ఫురణయుఁ గథ దాని పోల్కిఁ బొసఁగదు దీనన్.

క. నేనాసత్కృతినుండి ప్ర
ధానాంశము నెత్తుకొని యథామతి నీ కా
లానుస్మృతి మార్చి నూత్న క
థానక మేర్పఱచితిని ముదంబిడు ననుచున్.

గీ. ప్రథితపండితకవికృతగ్రంథములకుఁ
బ్రతిగఁ గృతులను మాదృశుల్ వ్రాయుచుంద్రు
బ్రహ్మనిర్మించు బ్రహ్మాండ భాండములకుఁ
బ్రతిగఁ గుమ్మరిసేయు మృద్భాండములను.

క. దొసఁగొకచోఁ బొసఁగిన, నీ
రసతయుఁ దోఁచినఁ గృపాతరంగితమతు లీ
రస మూనఁ బోక కవితా
రస మానుఁడి యున్నవట్టు ప్రాజ్ఞమతములా

నటుమీఁద నల్పె గయాక్షేత్రమునఁ బిత్రు
తర్పణంబులుఁ బిండదానవిధులు
కృతులను గైకొని పిత్రుపితామహుల భా
స్వత్కీర్తి ధాత్రి శాశ్వతము నర్చె

గీ. వినయమునఁ జేసె వేదాంతవిదుల చెలిమి
అర్థిఁ బఠియించె నుపనిషదర్థములను
బ్రహ్మమున నిల్పె మనము వైరాగ్య సరణి
నీశ్వరార్చాపరుండు సిద్ధేశ్వరుండు.

చ. సకలగుణంబులన్ దనకుఁ జాలిన మానిని "కృష్ణవేణి"నా
మకసతిఁ బెండ్లియాడి, యసమానయశోవిభవాభిరాముఁ
డై । ప్రకట సుఖంబు లందుచును భాసిలు ధన్యుఁడు సిద్ధ
శర్మతా । రక కలకాలమున్ శుభపరంపరలన్ దనివారఁ
గాంచుతన్.

కం. ఏతాదృగ్గుణునకుఁ బ్ర
స్ఫీత యశస్సాంద్రునకును సిద్ధేశ్వర వి
ఖ్యాతాభిధాన బుధునకు
వీతాఘున కమలతత్త్వ విజ్ఞానునకున్.

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నారచియించు నీ కావ్యం బస్మద్దేశికాశీః ప్రభావంబున.

క. మంతునకునెక్కుడగ నిజ
కాంతున కసమానయశముఁగడలు కొలిపి, నే
రెంతయుఁగనుఁగాత ఖిదా
నింతనకవిరచితకావ్య నిచయమునందున్.

ప్ర ణ య కు సు మ ము.

ప్ర థ మ ద ళ ము.

గీ. పెద్ద కాలమునకువచ్చు ప్రియవసంతు
మేలువార్తను వినియె కాంబోలుఁ జిగురు
జొంపములఁ బూల మొగ్గల సొగసుచేసి
కొసఁగ మొదలిడె ముదమున వనలతాంగి.

గీ. పుష్పవతియయ్యె మల్లికా మోహనాంగి
వరుసఁ గాదంబినియును గర్భంబుఁ దాల్చె
ఘనరసాలతరుశ్రేణి కడుపుపండె
హర్షదాయక మగు వసంతాగమమున.

గీ. తళుకు బెళుకుల పూవులఁ దావు లదికి
పేర్మి సఖులకు విరితేనె విందొనర్చి
ఆమ్రపల్లవభుక్తిఁ బికాళిఁదనిపి
సంతసంబు నొసంగె వసంతలక్ష్మి.

గీ. తమ కొసర్చిన మేలెంచి భ్రమరములును
పరభృతమ్ములు నెల్లెడ భవ్యమధుర
మంజులారావ గానసముంచితగతిఁ
జాల పొగడఁగ దొడఁగె వసంతరీతి.

గీ. లతలనూఁతగఁ గొనుచుఁ బల్లవములంటి
చనుచుఁ, గోరకముల కొన గొనుచు మెల్ల
మెల్ల నడయాడనేర్చె సమీరసుతుఁడు
క్రమత బలుపెక్కు సుమనోనురాగమొసఁగ.

గీ. పుష్పాది దుమారముల మెయి పొలుపు తెలుఁగఁ
బలుమఱును దేనెవాఁకల జలకమార్చి
ఆసుకొనఁ బంపుచుండెఁ నిండారుప్రేమ
మందపవనార్భకుని మధుమాసలక్ష్మి.

వ. అట్టి వసంత వాసరంబుల నొక్కనాఁడు.

ఉ. సంతస మగ్గలింపఁగ వసంతకుమారకుఁ డాత్మనూత్న
ప్రాంత సముంచితోపవనవాటికలన్ విహరింప మల్లికా
కాంతనుగూడి నేఁడ్కఁజని కామినికిన్ వివరించుచుండె న
త్యంతముఁ బ్రేమపొంగి పొలుపార నవీనవనీవినోదముల్.

చ. లలన! మరాళిఋత్తుసలిలంబులఁ గ్రుంకిమృణాళనాళమొం
డెలమిగ్రహించి తాఁబరువుతెత్తఁగఁ దజ్జలజంబు నీటిపై
లలితపుబూవుటోడగ విలాసవిహారము సల్పుఁగంటె? లో
పలభ్రమరార్భకుల్ ప్రకృతిభావవిలీనతఁ బాటఁ బాడఁగన్.

సీ. తమి సరోవర తరంగముల నుయ్యేలలూఁగు
నంచదంపతుల నెయ్యంపు నుడులు
బలిసి క్రొవ్వునఁ బరస్పర జిగీషను గూయు
కోయిలజంట కూకూ స్వనంబు
జిలిబిలి పలుకులఁ జేరి ముచ్చటలాడు
శుకశారికల పల్కు సొబగుఁదనము
మకరందపాన ప్రమత్తత ఝుమ్మను
గండు తుమ్మెదపింఛు మెండురవము

గీ. లాలకించితి కాదె విశాలనయన
కెరలియారీతి వీణఁ బల్కింపఁ గలవె?
యను మనోహరు పల్కుల కన్ను మిన్న
యొసఁగెఁ జిఱునవ్వుచేతఁ బ్రత్యుత్తరంబు.

గీ. “కొమ్మ! వలయు సుమములు కైకొమ్మ”యనుచు
“జాతఫలముల రుచి కొంత చూత” మనుచు
“మించు తిలకంబు లవె తిలకించు” మనుచుఁ
“జూచితివె పోఁక ప్రోఁకల సొబగు”ననుచు

క. ఆరామరామణీయక
మా రామకు నట్లు చెప్ప చంతంత ముదం
బారఁగఁ గోరిక లూరఁగఁ
జేరెఁ జెలయేటి తటము చెంతకు, నందుఁ

గీ. ఏటి తరఁగల నేస్తమ్ము నెనసి వీచు
కమ్మ తెమ్మెర లెంతొ సౌఖ్య మ్మొసంగ
వాలుకావేదిక నతండు పవ్వళించె
ముగుద నుందొడ యుపధానముగ నెసంగ

వ. అంతఁ బ్రభాకర కర ప్రసరణమ్మునఁ గనులకుమిఱు మిట్లుగొల్పుచు నొప్పారు సెలయేటి తళత్తళలం దిలకించిమించిన హర్షంబున నతండు

క. జరఠారుణాతపమ్ములు
బరువఁగ బంగారు నీటి వాఁకయు.పోలెన్
గరముం గనుఁగవకు మనో
హరమై సెలయేఱు మగువ హర్ష మొసఁగెడిన్

ఉ. శుకపికశారికాళికులసుస్వరభాస్వరతాన మొప్ప, వా
రకముహుఃరాచలత్పృథుతరంగమృదంగరవం బెసంగఁగాఁ
బ్రకృతిరహస్యముం దలఁచి పాడుచు నున్నది భావగీతముల్
సకియరో! యీ సరిద్రమణి సారతరుల్ తలలూఁచి మెచ్చఁగన్

గీ. ఉచ్చభూభాగముల నుండి యుఱికి యుఱికి
పడి గభాలున దూఁకు నంభస్సు చెదరి
పొంగి పొరలఁగ రేఁగు తుంపురుల సొబగు
కవుల వర్ణనకును మించి క్రాలు నబల!

గీ. అనుచు బహు వర్ణనంబుల నతుల గతులఁ
బ్రమదమును నించు సరససంభాషణములఁ
జరపు నొక కొంత ప్రొద్దంత జలజహితుఁడు
చరమగిరిఁ జేరుటయు నల సరసుఁ డపుడు

గీ. గాసిఁ బవలెల్లఁ బయనమ్ముఁ జేసిచేసి
బడలికలు వాయ వరుణదిక్ జలజనయన
యింట విశ్రాంతిఁ జెందఁగ నేఁగె నినుఁడు
చాన! మన కింటి కేఁగఁగ సమయ మయ్యె

వ. అనవుడు నమ్మల్లికాలతాంగి కింశుకప్రవాళబంధూకచ్ఛాయాచ్ఛాయాదంబయి యలరారు సంధ్యారాగంబుఁ దిలకించి

గీ. తన్ను విడి చను ప్రియుఁ మిత్రు నెన్నొ గతులఁ
బులుఁగుటెలుఁగుల బతిమాలి ముద్దు మోము
కంద విలపించు దినలక్ష్మి కలికి మొగము
చాయ లన నాథ! సంజకెంజాయ లలమె

గీ. తన మనోహరు నెడబాటుఁ దలఁచి కుమిలి
కుమిలి రోలంబనినదసంకులత నేడ్చు
కమలినీకాంత నెమ్మోముఁ గనిన డెంద
మున భయంబగు - నను కాంత కనియె నతఁడు

క. క్రమముగ సంయోగవియో
గము లవి సహజమ్ము లెల్లకడలను వితగాఁ
గమలిని గతికై వందురఁ
గమలానన! తగునె హృదయ కమలము కమలా

గీ. పద్మినికి సూర్యునకె కాదు పడఁతి కలువ
కన్నెకును జంద్రునకు నంత కాదె? మఱియుఁ
దలఁపఁగా మల్లికావసంతులకు సంత
కాదె? జగమంతకును నంతకాదె? కడకు

గీ. మల్లికాతన్వి కందలి "మల్లికావ
సంతులకు సంతె" యను పల్కు చాల హృదయ
దారకంబయ్యె నెమ్మది తత్తరించెఁ
గొమ్మ కనుఁగవ బాష్పముల్ గ్రుమ్మరించె

గీ. ఎంత మృదులమొ గాని పూర్ణేందువదన
మనసు నీఱయ్యె నొక మాటమాత్రముననె
ఎట్టి ప్రణయమొ కాని పద్మేక్షణకును
బతివియోగపువాక్యమే మృతిగఁ దోఁచె

గీ. అతివ మనమును గనుఁగొని యాతఁ డపుడు
చానఁ గౌఁగిటఁ జేరిచి జాలువాఱు
కనులనీ రుత్తరీయంబుకడలనొత్తి
మురువుఁబల్కుల నెంతెంతొ బుజ్జగించి

గీ. చెక్కుటద్దంబులను జిఱుచెమట ముత్తి
యములు గుము లయ్యె నేటికే? విమలవదన!
చిన్నిమురిపెంపు నెమ్మోము చెన్నుదఱఁగి
చిన్నవోవఁగ నేటికే? చెలువమిన్న!

గీ. రమణి! విపరీతభావాంకురములు మొలక
లెత్తెనే? నీహృదయసీమ, నింతదనుక
రాణఁ బొలిచిన మన యనురాగసస్య
మంతరింపఁగ నాతి! దుర్దాంత రీతి.

గీ. వేడ్కఁ దనయంత విచ్చి పవిత్రమైన
ప్రణయసుమము సుఖసుగంధబంధురంబ
గాని, విపరీతపరిణామకలనఁ గాదు
దుస్సహవిషాద దుర్గంధ దూషితంబు

గీ. తరుణి! యేటికి మది సస్యధాకరింపఁ
దగదు, తగదు, ప్రకృతివిరుద్ధంపుఁ దలఁపు
ఒక్క పుష్పు పూచి దాని నెత్తురొక్క ఫలము
పొడము నుండేనిఁ గలదఁటే పూవుఁబోఁడి

గీ. ఏల భయపడ భయపడనేల యనుచు
నెంతొ బతిమాలు కాంతున కింతి, కంఠ
గద్గదిక చేతనో మేని కంపముననో
ననుసఁగఁ జాలకపోయెఁ బ్రత్యుత్తరంబు

గీ. అనుపమప్రేమసూత్రబంధనము చేత
నతఁడు నా కన్న దంపతు లైరి గాని
నామమాత్రము సూత్రబంధనముచేత
బద్ధులయి కూడు బడుగుదంపతులు గారు

గీ. వలపుఁ జనవున నెనయు దాంపత్య మరయఁ
దావులకుఁ దావలంబయి తనరు సుమము
బహుముఖ నిర్బంధఘటిత దాంపత్యవిభవ
సరణి నిర్గంధనిస్సారజతుసుమంబు

గీ. తావి గల పూవునకుఁ జక్కఁదనము లేదు
చక్కనగు పూవునకుఁ దావిసరకు లేదు
తావియును జక్కఁదన మున్న పూవొకండు
పొడమినను నిరపాయమై పొలుచు టరుదు

గీ. చాలకోమల లీల రసాలకాండ
మొరసికొని ప్రాఁకుచున్నది యొక్క లతిక
ఊహసేయఁగలేము మనోహరంపుఁ
బూలుపూచునో, నడుమనే పొలియునేమొ

గీ. సారతరుసంశ్రయణసుఖ మారఁ గల్గె
ననుచుఁ బొంగుచు నున్నది యల్ల లతిక
అవల నా కుజమే తన యంతమునకు
హేతు వగు నేమొ భావ్యర్థ మెవ్వఁ డెఱుఁగు

ఆ. కాలవశతఁ జేసి యాలత కాయువు
తీఱె నేనిఁ బిదప నా రసాల
కుజమిఁ కేటికి. వనకుంజపుంజము నందు
నిలిచి యుండ నిలువునీఱు గాక

గీ. ప్రియలతకు బెడఁబాయుట వితతదుఃఖ
మగ్నమానస మగు మావిమ్రాకు పట్ల
నకట! అది యేమొకొ వనపాలకుని చేతి
కటికు గొడ్డలికిని రాదు కనికరంబు

గీ. పూర్వకృత పుణ్యలతికలు పూలు పూచి
ప్రేమదంపతు లయిరి యా పిన్న వారు
విరస దురదృష్టవాయువు వీచి తుల్ప
కున్నఁ దత్సుమములఁ దావు లొదవఁ గలవు.

గీ. ముగ్ధత యదెంత చేసెనే ముద్దుగుమ్మ
భావ మెఱుఁగక యిటు జాలిపడియె దేల?
అనుచు నాతఁడు ప్రియసతి ననునయించె
ముద్దుచెక్కిళ్లు నిమురుచు ముద్దుగొనుచు

ఉ. మల్లిక ధైర్యమంది, పతిమన్ననలంతకునంత సమ్మదా
భ్యుల్లసనంబొసంగఁ దెలివొందిః«మనోహర! మిమ్ము బాయనే
నొల్ల వచింపఁ బోకుఁడిటులొప్పని పల్కులనింకమీఁద, మీ
కెల్లిదమైకనంబడెనె యిట్టి విషాదకరప్రసంగముల్

గీ. ఇంపుగులుకఁ బ్రేమోపఘ్న మొనసి బలసి
పడుగు పేకలుగా నల్లి పాఁకుచున్న
కోర్కె వల్లికలను దెగఁగోయఁ బరుష
వాగ్లవిత్రములకు నేల పదును వెట్టె?

గీ. నట్టనడిసంద్రముననున్న నావికునకు
నావ ప్రిదిలెడునను భీతిభాసమునకుఁ
దట్టనేనియు గుండియల్ దద్దరిలవె!
అకట! జీవితాశాదీపమాఱిపోవ

గీ. చిరతరామయ శిథిలుఁడై చివికి చిలికి
నవియు రోగి కరంబుఁ గ్రన్నన స్పృశించి
వెజ్జు నిర్దయ విఱిచెడి పెదవి విఱుపు
నాథ! సద్యోమృతికిఁ గారణంబు కాదె?

గీ. నాథ! అతిసుకుమారమనస్సుమంబు
మంజులాలాపశీతల మందమారు
తమున కోర్చును గాని, దుస్తరకఠోర
వాక్యఝంఝామరుద్ధాటిఁ బ్రదుకఁగలదె?

చ. అనివచియించునాయువతినాచతురుంపుమృదుప్రసంగగుం
భన సరసానులాప విభవ ప్రభవాతత మోదమగ్నచి
త్తను బొనరింప,సంశయము తక్కఁగసోక్కినమానసంబుక్ర
న్నన గడిదేఱినారమణినాథునిఁ దేల్చెను పుర్వజెయ్యెలన్

వ. అంత నవ్వసంతుండు

గీ. అలనభోమణియను దివ్వెమలిగి పోవ
డంబలరఁ గ్రమ్మ ధూమపుంజంబనంగ
నలమఁ దొడఁగెను దమము దిగంతరములఁ
సకియ! మనకింటి కేఁగఁగ సమయమయ్యె

వ. అనుచుఁ బయనంబుకానున్నవారలకునమస్కరించి యవ్వనపాలకుల నొకండు.

గీ. పండిపండని తెలిచేమపండ్లు కొన్ని
పండి పగిలిన దానిమ్మపండ్లు కొన్ని
ఎండి యెండని తగు ద్రాక్షపండ్లు కొన్ని
దోయిఁటను మల్లికావసంతుల కొసంగ

వ. మఱియొకచో.

గీ. బొండుమల్లెల గుత్తులు పొగడపూల
దండలును మల్లికాసుమస్తబకములును
మొగిలిచెండ్లును దవనంబు మొల్లమొగ్గ
తెలమిమై మల్లికా వసంతుల కొసంగె

క. ఫలములు సుమములు గైకొని
లలనయు నా లలితగుణుఁ డలఘుమోదము చి
ప్పిల నింటి కేఁగుటయు ది
గ్వలయంబుల బలసి వెలసె బలితంపు టిరుల్

గీ. యామినీపృథుశుక్తిగర్భాంతరమున
వేన వేలకు మిగిలి యావిర్భవించెఁ
దారకామూల్యజాతిముక్తాఫలములు
ప్రబల కాంతు లజాండకర్పరము నిండ

గీ. తరులు గిరులని యనక సాంతముగ జగముఁ
జెనకి మ్రింగిన చీఁకటి శిరముఁదన్ని
వెలుఁగఁ దొడఁగెను దారకల్ - కలరు ప్రాపు
నెక్కువారల తలఁదన్ను నుక్కడింప్రు.

గీ. కంటికాగని తారకా గణము మీఁదఁ
గాలు ద్రవ్విన తమము చీకాకునందె
నల కలానిధిఁ గాంచి గోడలను, గొందు
లనెటో డాగె నపండితు లక్షణమున.

గీ. నిగిడి బ్రహ్మాండ భాండంబు నిండిపొంగి
కెరలు గాఢాంధతమసపంకిలజలంబు
అంతలోఁ దేలుకొని తేటయయ్యె శిశిర
కరకతకబీజసంస్పర్శకారణమున.

క. మల్లికయు వసంతుఁడు ను
త్ఫుల్లలఁ జలకమాడి తత్త్రితయులం
మెల్లం బుల్లాసమునఱ
వెల్లిగొన భుజించి పిదప వేడుకలలరఱ.

సీ. ప్రేమ వాక్యంబుల పెంపునింపెసలారఁ
జల్లనిగాలిఁ బహారునల్పి
జంత్రగాత్రమ్ములు జతకూర్చి తమిఁగూర్చు
ననురాగమున రాగ మాలపించి

మాటపై మాటగాఁ బోటి పందెమువైచి
యలయక తూఁగుటుయ్యాలలూఁగి
కప్రంపుఁ బల్కుల కమ్మతావులను గ
మ్మునఁబొల్చు మంచి తమ్ములముసేసి

గీ. తనువు పులకింప మంచి గంధంబులలఁది
పరువు టలరుల నొఱపైన పఱుపు శయ్య
పైఁ సుఖించిరి రే యెల్ల బహుళగతులఁ
బంధువెన్నెల బయఁట నా పడుచువారు

గీ. దిక్తటమ్ములొరసి కౌముదీరసంబు
నింగికిని బొంగు వాఱుచు నిండియుండ
శాంతనిశ్శబ్దతాస్ఫూర్తిఁ జాలఁదనరి
ఆ నిశీథంబు నిస్తరంగాబ్ధిఁ బోలె

గీ. మనుజపశుపక్షికంఠనిస్వనము సడియు
సన్నయును లేని యన్నిశా సమయమొప్పె
కామరోషాది విషయ వికార రహిత
మా మహాత్ముని సన్మన స్సీమవోలె.

———

ప్ర ణ య కు సు మ ము

ద్వి తీ య ద ళ ము

గీ. కుక్కుటమ్ముల కొక్కొరోకోస్వనంబు
కన్నమున్నగ విప్రగృహాంగణముల
నుదితమై వరలెను "హరిః ఓమ్" అటన్న
ప్రణవనాదంబు కర్ణ పర్వంబుగాఁగ.

గీ. ఉదయదర్కుని వైభవాభ్యుదయమంచి
సరసిజాగారసుప్తోత్థచంచరీక
బాలికలు పాడుచున్నారు మేలుకొలుపు
కవికుమారుల డెందముల్ కందళింప.

గీ. ఎంత చర్చించినను సుంత యెఱుక పడని
భావగర్భితవాక్యసంభాషణములఁ
బులుఁగుదంపతు లేమేమొ ముచ్చటలను
జేయుచున్నారు సృష్టి వైచిత్ర్యమేమొ.

గీ. తస్కరోలూక వితతికిఁ దక్క, తక్కు
ప్రాణి సంతానమునకు సంబరము పొదల
విన్ననకు వన్నె హెచ్చఁగ వెడలెఁ బొడుపుఁ
గొండతల నుండి నూనూఁగు కొదమ యెండ.

గీ. బంగరుం దళ్కు లే యెండ పరిసరస్థి
తావనీజాత మృదుపల్లవాంతరముల
నుండి మెయిఁ బ్రాఁకి యంతంత గండుమీఁకి
పంత మూనినగతి గిలిగింతఁ బెట్టె.

చ. కను లటు మోడ్చి శయ్యనటు కమ్మఁబరుండిన కొంతకొంతనే
ఫునకుఁదటాల్న లేచిమొగమున్నయసంబులుఁబుల్మికొంచు
నె । మ్మనమున నేమి యీనిదుర్దశమ్ము ? పరుఁటెనె యింత
ప్రొద్దుదాఁ । క ననుచునొయ్యనొయ్యఁగరకంకణనిక్వణమే
దురంబుగన్.

సీ. చెల్లాచెదరు గాఁగఁ జెదరిన యట్టిసుం
గురు లడంగఁగఁ గొనగోళ్లఁ దువ్వి
వలపు కార్యంబుల పట్ల రాతిరి బిగి
సడలిన జడ సుంత చక్కఁ బఱచి

ననవిల్తు కయ్యంపుఁ బని యడావడిఁ జిక్కు-
సడిన హారంబులు సదిలపఱిచి
కరఁగి మొగంబెల్లఁ గ్రమ్మిన కస్తురి
బొట్టు కడిగి క్రొత్త బొట్టుఁ బెట్టి

గీ. చారు లోచనయుగళిఁ గజ్జలముఁ దీర్చి
కోరి తీసిన జిలుగంచు కోకఁ గట్టి
మెలఁత మితభూషితాంగియై మేడమీఁద
నున్న పతిసజ్జఁ జేరి తా నున్న వేళ

ఉ. ప్రణయ మెలర్ప నిర్వురుఁ బరస్పరవాక్చతురత్వవిత్తనై
పుణి రవణింప మేల్సరసపుంబలుకుల్ పచరించుచుట్టునన్
గుణివరుఁ డవ్వసంతుఁ డను-గోమలి! యింతటి నిద్రకేమికా
రణమొకో? తట్టి లేప నొక రాణఁగనంబడి తేమిహేతువో.

క. అను పతి కను సతి యనుగతి
మనవి వినుము నాథ! చెప్ప మఱచితి మీతోఁ
గన నయ్యె నొక్క కల యది
వినిపించుటకును మనంబు వెతనందుఁ జూఁడీ

గీ. రత్నములకెల్ల నాయకరత్న మగుచుఁ
దమకుఁ బ్రేముడి రత్నమై తనరు నొక్క
యామలకమంతరత్నంబు హస్తయుగళిఁ
గొంటి రాడించి యాడించి యంటి రిట్లు.

మ. అబలారత్నమవీపునాపయినమూల్యంబైన యీరత్నముల్
ప్రబలామోదదవస్తువుల్ ప్రియపదార్థంబుల్ సదా నాకటం
చుబహూక్తిస్థితిమెచ్చికోల్పలికిమించుంబోఁడియీరత్నమి
త్తుబళా! నల్ జతురంగఖేలనమునందుల్ గ్రిందుగావించినన్

వ. అనుచుఁ జతురంగబలంబులఁ గట్టాయితంబు సేయ
నొండొరుల గెలుపుటాస మోసులెత్త నెత్తులు నడుపుచు
నొక్కచో నుత్తలపడుచు మఱొక్కచో మదికి ధైర్యంబు
హత్తించుచు పిఱుతివియక యిరువురము మున్మురమ్ముగ
ఖేలనలాలసమానసులమయి యాడుచుండ నే నెట్లకేలకు.

గీ. మాఱుమూలనఁ గాపున్న మంత్రివరుని
గిటడంచుచు-తెలిచిరా, జాటకట్టు-
అనుచు నాట ముగింపఁగ నంతఁ జంత
చేసి యీరీతి నానతిచ్చితిరి మీరు.

గీ. నాతి! యీారత్నమును గూర్చి నాదు మదికి
సంశయంబొండు గల్గె నా జాడఁ దగిలి
యాట నోటమిఁ గంటి నం చంతలోన
నేను-తెల్పుఁడి సంశయం బేమి-యనఁగ

క. ఈ రత్నధళధళద్యుతు
లీరంగులును పయితళుకులేనా తగ నీ
తీరున లోననుఁ గలవా
ఆరయవలె నన్న కోర్కి. యాత్మ జనించెఁ"

.గీ. అనుచు మీారన్నపల్కుల కల్లన నగి
నన్ను వెఱ్ఱిగఁ దలఁచి యీా పన్నుగడను
బన్నితివొ? రత్న మీాకున్నవదల నంటి
నప్పు కాదు పరీక్షింతు నాతి! యనుచు

గీ. అప్డు రొక చూపుఁ జూచితి రంతలోన
మూర్ఖభావంబు తోఁచె మీా మొగము నందు
హృదయ మను పుస్తకంబున కెన్న మొగము
విషయసూచిక యగుఁ గాదె విజ్ఞులకును.

ఉ. ఎన్నఁడులేని మూర్ఖమతి యెట్టులగల్గెనొ యేమొకాని నే
నెన్నివిధాల వేఁడిన మఱెన్నివిధంబులనష్టు సాచ్చినన్
న న్నొకలెక్కఁగుంగొనక నాదృతిసేయుచునట్టి రత్నముల్
గ్రన్ననఁ గేలనూని యొక రాతికి రెట్ట కొలంది కొట్టినన్.

గీ. తత్క్షణంబది భయదశబ్దంబు తోడ
ఖండ ఖండము లగుచు సల్లడలఁ జెదరె
గనులు మిఱుమిట్లుగొనఁదళతళ్కాంతు లొలయ
నేల విషమ పరీక్ష యం చేనుపొగుల.

ఉ. పిదప సమూల్యరత్న మవివేకత నాశముఁ జేసికొంటి బె
ట్టిదపు టకృత్య మిట్టులఁ గడిందినొనర్చితిఁ జెట్టపుట్ట నె
య్యదియిఁకనాకుదిక్కనుచు నంతకునంతకు దుఃఖముబ్బ
మీరదవద్లై తిరహ్ణుహృదయంబొగిసోలిపొకాలితూలఁగన్

క. "నాప్రాణప్రియరత్నము
నాప్రాగ్జనిపుణ్యఫలము నా భాగ్య మయో
నా ప్రాణముఁ గొల్పోయితి
హాప్రియ మిఁక నాకుఁ గలదె యవనీస్థలిపై".

క. అని పలువిధములఁ బలుమఱుఁ
గనువారల గుండె పగులఁగా బహుదుఃఖం
బున శిరము మోదికొంటిరి
కనుఁగవ జల మూరియూరి కాల్వలుగట్టన్

గీ. అట్టి మిమ్ముఁ గనులను జూచు నప్పు డేను
భ్రమానుపడి నిల్చితిని శిలాప్రతిమ వోలె
నంతలోఁ దట్టి లేపితి రా బెడంద
తత్తరంబునఁ మేల్కొంటి మత్తుగదిరి.

క. వేకువఁ దోఁచిన యీ కల
వ్యాకులతం జెంది మనము ప్రాణేశ్వర! చీ
కా కయ్యె దిన నే మగు
నో, కీడో, మేలొ, యనుచు నురిఁ బడ్డితిరిన్

వ. అనన వసంతుండు.

చ. కల యనఁ గల్ల యందులకుఁగా మదిచేవ్పడఁ గుండ నేటికిన్
గలలు నిజంబులైన నలకానతి తానయినట్లు, స్వర్గపీ
ఠులఁ జరియించినట్లును భృగుప్రభుతన్ గనినట్లు, స్వప్నవృ
త్తులఁ గనువారలెల్లఱును తొయ్యలి! కాంచిరె తత్తదర్థముల్

క. చెడుకల చెట్ట పొసర్పదు
కడు మేలుగఁ దోఁచు స్వప్నగాథలు తగు మే
లొడఁగూర్పఁ జాల వేటికిఁ
బడఁతీ! కలలోని పొల్లువార్తల కలుకన్

చ. తనతలనొక్కచెట్టుకొసఁద్రాటను వ్రేలఁగ గట్టిఁ యంతటన్
బనిపడి వేఱొయొండెడకుఁ బాడములంబయి కెత్తి, కేలుఁదో
యిని నడయాడినట్లు, పయి నేదియొరీతిగఁ దోఁచు స్వప్నవ
ర్తనమున కర్థమొండుకలదా? తలఁపన్ వలదా? తలోదరీ.

గీ. వికలహృదయుండు కూసెడి వెఱ్ఱి మొఱ్ఱి
వెడగుఁ గూఁతలకును, స్వప్నవృత్తులందుఁ
గల్పితము లగు విపరీతగాథలకును
అంతముండునె? వికచసితాబ్జనయన!

గీ. ఆకులత యేటి కా కల పోకడలకు
నీకలవిధంబు మదికి రానీకు మింక
లలన! కలతవడం బని కలుగ దందు
వితగ వెతనంద నేటికే వెఱ్ఱిదాన!

క. దిట్టవనుకొంటి సయ్యో
వట్టి పిఱికి వేమొ యనుచు వనితామణికిన్
నెట్టన ధైర్యముఁ జెప్పెను
పట్టున వినవచ్చె బహుళవాద్యారవముల్

క. ఆ వ్యాజంబునఁ బడఁతిను
నోవాక్యలతను సడంప నూల్కొని యాంతం
దవ్యక్తమధురగళనిన
దవ్యాహారమున నిట్లు తనసతి కనియెన్

క. పెండిలి యూరేగింపో
యుండొక శుభకార్యవిభవమో కాని మహో
ద్దండత వాద్యస్వనములు
మెండుకొనన్ బయలువెడలె మెలఁతరో! వింటే

మ. చనుదెంచెన్ మనవీథికుత్సవ మిదే చానా! కనుంగొంటివే య
నుచున్ సుందరిఁ గూడి యాంతఁడును జాలాంతఃప్రవిష్టాస్యుఁ
డై । కనుచుండంగ నొకింతదూరమున నేకల్ జోకలేకంబు
గా । వినసయ్యెన్ బహుభారశోకవివశావేశాతిఘోరంబుగన్

సీ. పొగిలి దుఃఖంబును దిగఁద్రావి మదిఁ గుందు
బంధుగుల్ కొందఱు ముందు నడువఁ
గంటికిఁ గడవెమగాఁగ వాపోవుచుఁ
బిన్నవాండ్రార్తిమై వెంబడింప
నడుగడుగునకును శూద్రాంగన లంఘ్రులం
టగ వారివోసి దండములువెట్ట
నొకరివెంబడి నొక్క రొకరుగా ముత్తైదు
వలు భక్తిఁ బుష్పాంజలుల నొసంగ

గీ. నెలమి నింటింట నిలిచి గేహిను లొసంగు
పసపు, కుంకుమ, గంధంబు, పండ్లు, గొనుచు
నడుగు లిడుచుండె మెల్లమెల్ల నబలయోర్తు
శోకమయమగు నా జనస్తోమమందు.

గీ. పసపుకోకనుగట్టి, నెన్నొసటఁ బసపు
బూసికొని, పెద్ద కుంకుమబొట్టు పెట్టి
పిఱుదులనుదాటఁ దడితల విరియఁబోసి
నయనముల శోకరస మొల్క నడచుచున్న
పేరఁటాలికి మ్రొక్కిరి పౌరులెల్ల.

గీ. సకియ, కామెను జూపి వసంతుఁ డనియెఁ
దన్ను విడి చన్న పతియెడ దనకుఁగల్గు
భక్తియును బ్రేమ బ్రేరింప వనిత యతని
ననుగమించుచు నున్నది యమలచరిత.

గీ. భర్తయెడ నిజమగు బ్రేమపరతఁ గన్న
నెలఁత యాతని బెడఁబాసి నిలువఁగలదె?
పడఁతి! యీసతి తగుఁ బతివ్రత యనంగఁ
గాని.వోఁ బూనునే సహగమనదీక్ష.

గీ. పదుగురును మెచ్చుకొనఁ బతివ్రతలు పోత
నిక్కి నటియించు టక్కరి టెక్కులాడు
లెందఱైనను ముదిత! యీ యింతిఁబోలఁ
గలరె? పూనుదురే సహగమనదీక్ష?

సీ. ఆత్మేశు సంశయం ఋబనయింపఁగఁ జిచ్చు
దూరిన సీతావధూటి కన్న
మృతిగన్న పతికిఁగా నెదిరించి జమునితోఁ
వివదించి నట్టి సావిత్రి కన్నఁ

పతి యంధుఁ డగుటచేఁ బతియట్ల తాను నం
ధతను గైకొన్న గాంధారి కన్నఁ
బతులతోఁ బాటు విస్తృతకష్టముల కోర్చి
చాల పేర్గన్న పాంచాలి కన్న

గీ. మిన్న యని చెప్పఁదగు నీయన్నుమిన్న
మానవాంగనలందు నీ మహితచరితఁ
బోలఁ గల వారు కలరె? యీ కాలమందు
నతివ యెంతటి వరపతివ్రతయొ కాని.

క. అని మెచ్చెడు సతి కిట్లని
యెను మల్లిక-జగతి సాధ్వియే కడఁగలదో
కననౌనె? యేల పూర్వపు
ఘనసాధ్వులతోడఁ బోల్పఁగా నీ సుదతిన్

గీ. నిక్కముగ భర్తఁ బ్రేమించు నెలఁత యేని
అచ్చెరువుగాగ నీబిడ-చచ్చెనాథుఁ
డను పలుకు విని యిట్టు లీ యాటలాను
నయ్యరో సహగమనశబ్దార్థ మేమొ.

గీ. గుములుగుములుగ బందుగుల్ గోడుఁజెంద
దరికొనెను మంట నార్తశబ్దములతోడఁ
బగ్గ కట్టెలో ప్రాణముల్ బిగ్గబట్టి
కాంత మ్రగ్గుటయో సహగమన మనఁగ.

గీ. ప్రజ్వలించిన విరహాగ్ని మ్రగ్గిపోక
సగ్గ కే నిడ యుమ్మగ్గి బడుదు ననుచు
సాహసంబును బూను వేసాలమారి
జడుగు తనపతిఁ బ్రేమించు పడఁతి యగునె.

గీ. భర్తయుడు భర్తఁ బచరించుపడఁతుకను
మగని ననుసారఁ బ్రేమించు మానినికిని
హా స్వమాతాంతర సుసుఁడీ యరసి చూడ
స్థూలబుద్ధికి దుర్జ్ఞేయ సూక్ష్మ మిద్ది.

గీ. ప్రేమ క్రొంగాహి మోడఁ దాల్ప భీతిఁ గనదు
సంద్రములు దాట జంకదు, శైలవాన
కంచె కలుకదు, శృంఖలఁ గట్టువడదు
ప్రేమతత్త్వంబనుభవైకవేద్యమనము!

గీ. ప్రేమ కల మేరు వొక్కట్లు పెద్దదిబ్బ
వల్లకాడైన బంగారు పంటభూమి
వనముస్వర్గంబు స్వర్గంబు వల్లకాడు
తలఁచిచూడఁగఁ బ్రేమతత్త్వమ్ము వింత.

గీ. కొలఁతగా నెంచఁబోదు తాఁ గోలుతఁబడ్డఁ
గంటగింపదు దరికొను మంట దుముక
ప్రాణ మనఁ బ్రేమ కొక తృణప్రాయ మహహ
ప్రేమతత్త్వంబు మాటల వేద్యమగునె?

గీ. చెండి చెరలాడు గండ్రగొడ్డండ్లైన
వెల్లిగొని పాఱు నెత్తురు కేళ్లైన
కంపుఁగొట్టెడు మాంసంపురొంపియైనఁ
బ్రేమ, యానందమయభావవిభవమందు.

గీ. మనుజులకె కాదు ప్రేమసంబంధసుఖము
ప్రేమబద్ధంబు జగమెల్ల, ప్రేమచక్ర
మాదరువు చేసికొని సాగు ననవరతముఁ
బథముఁదప్పక పృథులప్రపంచరథము.

గీ. సంజఁ బ్రియుఁబాసి శోకించు చక్రవాకి
తియ్యని యెలుంగునం దోఁచు తేట పలుకు
లయ్యయో నాథ ! ప్రేమతత్త్వార్థబోధ
సూత్రములుగానె ? మృదుమనస్కులకుఁ దలఁప.

గీ. అకట! తన నిల్వరింపు తానకము చెడిన
మీఁద నిలుచునె తుదను నిమేష మేనిఁ
ప్రేమలత వాడిపోవక ప్రేక్ష్ల నఱకుఁ
దమకుఁ జెప్పఁగ నేర్చిన దాన నొక్కొ.

గీ. అనుచుఁ బ్రణయంపుసరణివాక్యములఁ బలుకు
కలికి మనముఁ "బరీక్షింతుఁ గాక" యనుచుఁ
దలఁచి యతఁ డనెఁ జెలువకో తలిరుబోఁడి
నీవు పల్కిన పల్కులు నిక్కవములె.

గీ. కాని యీకాలమందలి కామినులను
బతిఁ బ్రతిష్ఠగఁ బ్రేమించుసతియుఁ గలదె
జలధివలయితమేదినీతలము నందుఁ
బలుక వచ్చును గా కను పతికి మ్రొక్కి.

గీ. మల్లికాంత నవ్వి "నాథ! నా మనవి వినుఁడి
అట్టి సతి లేదులేదని యనఁగఁ దగదు.
కాంచఁగల్గిన నెందఱో కలరు నేఁడుఁ
బరమసాధ్వులు విశ్వప్రపంచమునను.

గీ. జగతిఁ గులటలఁ గలసియే సాధ్వు లుండ్రు
సత్తలను గూడి జలధిరత్నమ్ము లట్లు
ప్రాజ్ఞులు రహస్య మెఱిఁగి వేర్పఱుపఁ గలరు
తెలియ సట్టుల మీరు వాదింత్రుగాని."

ఉ. కాంతమనంబునంతఁ గనుగందగ సీత మృదూక్తియుక్తులన్
గాంతుఁడు పుల్కిపుచ్చె "లలనా! యిపుడీవు వచించినట్టి వృత్తాం
తము, ప్రేమతత్త్వము, నితాంతము స్వాంతముఁ దన్పె; మీఱు మే
లింతటి తత్త్వవేత్త్రి వని యెఱుఁగంజుమి" యంచు పంచనన్

ప్ర ణ య కు సు మ ము

తృ తీ య ద ళ ము.

గీ. పిదప నా ప్రేమదంపతుల్ వివిధవిభవ
సంపదల పెంపు సొంపార సకలసుఖము
లనుభవించుచు నిరుపమాన్యోన్యమైత్రిఁ
గాఁపురము సేయుచుండి రకలుషఫణితి.

చ. పతిమనసుం గ్రహించి తగువర్తన నాతనిఁ దృప్తిఁ జేయు న
య్యతివ; అతండు నా సుదతియాత్మపథంబు విధంబెఱింగి న
మ్మతిననుకూలుఁడై మెలఁగు; మాయురె! యొద్దిక యింతయొ
ప్పదం । పతు లిఁకనెవ్వరంచుఁ దమబంధుగులుం బెరవారు
మెచ్చఁగన్.

క. మల్లిక సద్గుణవల్లిక
లల్లుకొనె న్నాల్గుకడల నత్యుచ్ఛగతిన్
బెల్లుగ యువతీజనమ
తల్లిక యను కీర్తి పూచి తావులుచల్లెన్.

గీ. వయసునం బిన్న యయ్యు నా వసరుహాక్షి
పరువు, మర్యాద, గురువు, దైవంబు, పెద్ద,
పిన్న, పుణ్యంబు, పాపమం చన్న నేర్పు
వరల వర్తిల్లెఁ దను బతివ్రతలు పొగడ.

క. గౌరీపంచాక్షరి భ
క్త్యారూఢి జపింపకుండ నా పైని ముదం
బారఁ దులసిఁ బూజింపక
యా రామ భుజింప దలసియైన నొకప్డున్.

గీ. మగని కనవరతమ్ము సేమమ్ముఁ గోరి
ప్రమదమునఁ బుత్రసంతానవాంఛఁ జేసి
అతులితోన్నతభోగభాగ్యములఁ దలఁచి
ఆమృగీనేత్ర దిన మొక్క నోము నోము.

సీ. బహువిధఫలపరంపర లైదువల కిచ్చి
పడఁతి నోఁచెఁ బదాఱుపండ్ల నోము.
మున్నూట యరువదిమూఁడు వాయనముల
నాతి యర్పించె గండాలగౌరి

యుద్యాపనముఁ జేసె యువతీలలామంబు
ప్రాభవంబున లక్షపసపునోము
వేడుకమెయి యథావిధిగఁ బూరితిసేయఁ
గోమలి సావిత్రినోముఁ బట్టెఁ

గీ. బెక్కు ముత్తైదువలకుఁ దాఁ బెక్కుమార్లు
చీరలును రైక లిచ్చి యాశీస్సులందెఁ
బతియుఁ దనవర్తన కెద సంబరము సందఁ
గ్రమతరభంగి నా మల్లికాసుమాంగి.

ఉ. భామిని యొక్కనాఁడు తెలవాఱిన శ్రావణశుక్రవారమం
చా మెయి నాఁటిరాత్రికె సమస్తపదార్థము సంతరించి, శో
భా మహితంబుగాఁగ బహుభంగుల గేహమలంకరించెఁ దా
నోముకొనంగ? నంగన తనూలత నూతనరీతి ద్యోతిలన్.

గీ. నాఁటి వేకువ నభ్యంజనం బొనర్చి
గోమయమున సల తులసికోట యలికి
రంగురంగుల ముగ్గుల రకరకముల
రంగవల్లికలను దీర్చె రంగుమీఱ.

గీ. కాంత నెఱికురులను గీలుగంటమర్చి
కేల పూచినగతి భూషణాళి దాల్చి
కరమునను బెద్ద కుంకుమబరణిఁ బూని
బయలువెడలెను ముత్తైదువలకుఁ జెప్ప.

గీ. పొలఁతి పురమునఁ గల విప్రపుణ్యసతుల
నెల్లరను బిల్చె—తమ యింటి కేఁగుదెంచు
నా విశాలాక్షిఁ గాంచి ప్రత్యక్షలక్ష్మి
యింటి కరుదెంచె ననుకొందు రెల్ల సతులు.

గీ. "ప్రొద్దు ప్రొద్దున లేచి యీ ముద్దుగుమ్మ
మోముఁ జూచినఁ బాతకంబులు నశించు"
నంచుఁ గొనియాడుదురు పౌరు లాసుశీలఁ
బొలఁతిఁ గైకొన్నవాఁ డెంత పుణ్యతముఁడొ!

గీ. శాంతరసమొల్కు-ముదితయాస్యంబుఁ గన్నఁ
గరుణఁజిప్పిలుసతికటాక్షములు గన్న
నమృతమునుజిల్కు-కొమ్మవాక్యములు విన్న
మూర్ఖునకు నైన మ్రొక్కఁగ బుద్ధిపుట్టు.

ఉ. మంగళవాద్యఘోషములమందముదావహరీతిమ్రోయఁగ
న్యాంగనలందఱొక్కమొగి హర్మ్యతలంబుసలంకరింపఁ బే
మం గలబందుగుల్ ముదితమానసులై యిలునిండియుండఁగ
న్నింగవఁదన్నెఁ దద్గృహ మనూనవినూతనమోహనస్థితిన్

గీ. ఆ ప్రభాసితాంపరీతగృహాంగణమున
లీలఁ జరియించు మల్లికానీలచికుర
సద్మసీమండమండితభవ్యసరసి
హరిత విహరించు క్రొందమరాయంచయనఁగ.

క. ఇది గో వచ్చెద నని చని
యిది సలుకను రాకపోయి నేమొకొ యని యా
సుదతి మదిఁ గొందలంపడు
నెదురెదు రేచూచు, ధైర్య మెలమింగాంచున్.

చ. ఒకపనిఁ జేయఁబోయి మఱియొక్కపనిం బొసరించుఁ దంద్రమై
నొకతెఁదలంచి పిల్చు నిఁకనొక్కతె, వల్దనినోటఁ బల్కవా
రక యిటురమ్మటంచును గరమ్మునసంజ్ఞ యొసర్చు మల్లికా
ప్రకటచరిత్ర, యంత నిజభర్తృసమర్పితచిత్తవృత్తియై.

గీ. ప్రొద్దు పోయెనటంచుఁ బురోహితుండు
తారసింపఁగ మగువమనోరథంబు
పతిసమాగమసంశయ పంకమగ్న
మయ్యెఁ జనె నోమునోఁచఁగనతులభక్తి.

ఉ. శ్రీరుచిరంపుఁ దోరణవిశేషములున్ మెఱుఁగారుముచ్చిబం
గారపుఁ జిత్రపుంబనులుఁ గమ్మని గేదఁగిపూవురేకు సిం
గారము సౌరు మేలనఁటికంబము లింపొనఁగూర్పవైభవో
దారత నొప్పి యెంతయును హర్షమొసంగెను పాలవెల్లికన్

గీ. కలశ మారాధనము చేసి యల సుశీల
పతి ప్రతిష్ఠించె నట శుక్రవారలక్ష్మి
నలుగడల దీపకళిక లుజ్జ్వలత వెలుఁగ
సరవి సాంబ్రాణి ధూపవాసనలు వొలయ

గీ. పరమ సౌభాగ్యలక్ష్మి శాశ్వతము గాఁగఁ
బూర్ణమతి మా కొసంగుమంభోజవాసి
నీ! జగన్మాత! యంచు నిర్నిద్రభక్తి
పరతఁ బూజించె సతి శుక్రవారలక్ష్మి.

గీ. అగ్రిమతి లక్ష్మి ప్రత్యక్ష మైనయట్లు
చిత్తి మాయ త్రపఁబడి పూజించుచుండెఁ
దత్పరతను గుణవతీమతల్లి మల్లి
కాంబ, మంగళమతిఁ బేరఁటాండ్రతోడ.

గీ. మల్లికాతన్వి లలితంపు మాటలందు
కన్నుసన్నల, నునుమోముచిన్నెలందుఁ
గాఁపురం బున్న దల లక్ష్మి; కలికి నిపుడు
చూడ నోఁచినవారలే సుకృతు లరయ.

గీ. మేదురాదరలలితలక్ష్మీకటాక్ష
పక్ష్మితాంతవ మాడు నా భవ్యభవన
సీమ భోగంబు స్థిర మని చెప్పఁగలమె
స్థిరత యేకడ గన్పట్టు? సృష్టిలోన.

ఉ. పల్లవకోరకప్రసవపక్వఫలాదులచేఁ బత్రి వం
శోల్లస నైకహేతువు, మహోష్ణకరాతపతప్తపాంథసౌ
ఖ్యోల్లసనప్రదంబు నయి యొప్పు మహీజమొకప్డు వైభవం
బెల్ల నడంగ ప్రోడగుచు హీనతనందు, స్థిరంబె సంపదల్.

గీ. పుష్పవతులగు తీవియ ముద్దరాండ్ర
భ్రమరయువకులు చెనకెడు పట్టునఁ బిక
బాలికలు పాడు ముద్దుల వరుసపాట
లెల్లకాలము వినుభాగ్య మెట్లు గలుగు.

గీ. తటములకుఁ బుక్కిలింతలై చటులనినద
భాసురంబయి, సరసజీవనసమృద్ధి
వరలి కులికెడు పూర్ణస్రవంతి మంద
గమనసౌభాగ్య మెంతకాలము రహించు?

గీ. నిర్మలంబైన పండువెన్నెలలవిందు
బంతిపెట్టి చకోరదంపతులఁ దనుపు
సారశారదరాత్రులు శాశ్వతములె?
విశ్వవిభవంబులను లేదు శాశ్వతంబు.

గీ. నిలుకడలు లేవు లోకరీతులను, సతము
జగము కాలానుసారియై జరుగుచుండుఁ
గాలతీవ్రప్రవాహ మేకడల నెన్ని
వంకలుగఁ బాఱునో యదెవ్వం డెఱుంగు?

క. పతి సేమము చింతించుచు
మతి కమలార్చనవిధానమగ్నత పేరా
పతి పదిలపఱిచి, యేకా
గ్రతఁ జూపఱకనులవిందుగా నున్న తఱిన్.

క. పరికించెను భటుఁ డొక్కఁడు
మొఱపెట్టుచు, శోకనాదమునఁ బురజనముల్
వెఱగంది వెంట గుమ్ములై
పరుగులువాఱంగఁ బరువుపరువున నటకున్.

క. తన్నతిఁ జనుదెంచియు గళ
గ్రాహ్యదన్యము తోఁప మనము కలఁతపడంగన్
ప్రాప్తతభావము నతఁడు న
మృత్తత మొనరింపలేకయుండెన్ బెలుచన్.

ఆ. వె. అచటివారలెల్లరాతని గనుఁగొని
విహ్వలాత్ములగుచు వెనుకముందు
తోఁచ కొక్క మొగిని ద్రొక్కిలు పలుకులఁ
జేసి యతని పృచ్ఛచేసిరిట్లు

ఉ. గుండెలు బెండువాఱి కలగుండుపడన్ విలపింపనేల? నె
వ్వండయినన్ నినుం జెనకిబాధలుపెట్టెనొ, లేక గేహమం
దొండొక కష్టపాటు బెగడొందఁగఁజేసెనొ, కాక ముప్పువే
ఱొండుఘటిల్లెనో నుడువకుండ వగంబొగులంగ నేలరా?

క. అని పలుపురు పలువిధములు
గను ఖలికెషు కలకలంబు కాటియనెట్టన్
వనజాస్య మల్లికాసతి
యును బూజ ముగించి యచటికొయ్యనవచ్చెన్.

క. వచ్చిన యామెం గనుఁగొని
హెచ్చినదుఃఖమున హృదయ మెరియఁగ భటుఁడ
త్యుచ్చరవంబున నేడ్చుచు
నచ్చానపదముల వ్రాలె నతిశోకమునన్.

గీ. భటహతాచ్ఛోక నినదవిపాట్యమాన
మానసాంభోజ యగుచు నమ్మల్లికాంబ
వదనకళ మాఱిపోవఁగ వడకఁ దొడఁగె
వాతచాలితమల్లికావల్లి వోలె

ఉ. క్రొందొకకాల మట్టు లలికుంతల చింతఁ గలంగియెల్లు రా
కుంజుటమిన్నకుండె, నయనోత్పలయుగ్మమునిండిబాష్పము
ల్నిండుకొనంగ నంత నొకలీల మనంబును జిక్కఁబట్టి య
య్యండజయాన తద్భటున కాకులపాటెసయంగనిట్లనెన్

ఉ. ఎందులకేగియుంటివి?హృదయేశ్వరుఁ డెక్కడనుండె?సయ్యా
హో । డెందము వందురంగనుగడించిదివిషాదకషాయితాత్మ
నీ । నెందుల కెట్టులేడ్చెద? వి దేమిటఁ బుట్టిన దావవహ్ని? మ
మ్మిందటఁ గాల్చుచుండె వచియింపుమ, యేమిటఁ గొంప
మున్గెనో.

గీ. భక్తిఁ బూజించితిని శుక్రవారలక్ష్మిఁ
దల్లి నాయెడ నేటికి దయతొలంగు
వలదు వల దేలవాపోవఁ గలనిజంబుఁ
దెల్పు మన భటుఁడనె గుండె దిగ్గురనఁగ.

ఉ. అమ్మా! అయ్యయునేనునీపురవరప్రాంతోరుకాంతారమా
ర్గమ్ముంబట్టి సమీపపత్తనముఁ జేరంబోయి యందున్న కా
ర్యమ్ముల్ తీర్చి వెండివచ్చుతఱిదుర్దాంతోగ్రశార్దూలమొం
డమ్మార్గమ్మున కడ్డునిల్చె వివృతాస్యాత్యంతఘోరాకృతిన్

గీ. నిలిచిన బెబ్బులిఁ గనుఁగొని
నిలువున నీఱయ్యె మనము నిశ్చేష్టుఁడనై
నిలిచితి నట్లనె తురగము
నిలిచెన్ గాల్గదపలేక నివ్వెఱపడుటన్

వ. అప్పుడు వెనుకకుం జన మనుం దడుగుఁ బెట్ట వలనుపడమి, ముహూర్తమాత్రంబు చింతించి, జడియకు మని నాకు ధైర్యంబు కలుగఁ బలికి వసంతకుమారకంఠీరవంబు సైంధవంబు డిగ్గనుఱికి, కరవాలం బొఱ వెఱికి ఝళిపించి హుంకరించి తన క్రూరసత్వంబు నష్టసేయక మా కెదురించి నిలిచెన నదియు బెదురుగొనక వాలం బల్లసల్లనాడించుచు.

క. కొండలు మాఱ్మ్రోగఁగ ను
ద్దండతఁ గను గంసుమీఱి తతస్ఫురత్ప్రో
చ్చండకఠోరార్భటి నది
గాండ్రించెన్ వనమృగాళి కలగుండుపడన్.

మ. బధిరీభూతదిగంతరాళ మగు తద్ధ్వానంపుఁ జేడ్పాటునన్
గుధగోపాంతనితాంతసాంద్రవిపినక్ష్మోణిం జొరంబాఱెహృ
ద్వ్యథ సర్వంబుః ప్రభుండతంద్రభుజగర్వాఖర్వదుర్వారశౌ
ర్యధురోదాత్తత నిల్చె హస్తకరవాలానర్తనస్ఫూర్తితోన్.

క. వడవడ వడఁకుచు నేనొక
కడ నిలిచితి దాని బారిఁ గడవఁగ గతి గ
న్పడమినిఁ గడ కది నాపైఁ
బడఁ గడఁగఁగ భీతితోడఁ బడితిన్ బుడమిన్.

క. నాపైఁ బడ నుంకించెడు
నా పులికిని మత్ప్రభుం డహంకృతి నడ్డం
బై పిఱుతివియక నిలిచినఁ
గోపంబున రేఁగి యద్ది గోళ్లన్ జీఱెన్.

ఉ. చీరిన లెక్కఁ గొంగొనక చెచ్చెరఁ జిచ్చఱపిడ్గువోలె దు
ర్వారవిరోధిఘోరబలవారణమస్తకపాటనక్రియా
క్రూరకరాసిఁ ద్రిప్పుచల క్రోల్పులిపైఁ గవిసెన్ గుమారకం
ఠీరవ మార్భటిం గనుల నిప్పుక లొల్కఁగఁ దామ్రనేత్రుఁడై

ఆ. వె. పులికి రాచపులికిఁ బోరు ఘోరంబయ్యెఁ
గ్రూరనఖఖరాసిదారితోభ
యోరుదేహరుధిరధారార్ద్రపరిసర
భూమిభాగ మగుచు భీమపఱిచె.

క. అట్టులఁ బోరెడు పట్టునఁ
బట్టువదలి చేతి కత్తి పడిపోవ వెసన్
బెట్టిద మగు వ్రేటునఁ బడఁ
గొట్టి మృగం బొడిసి తేని కుత్తుకఁ బట్టెన్

వ. పట్టియిట్టట్టుఁగొట్టుమిట్టాడసీక యా లలితదేహుఁ గతాసుం జేసిపొదలమాటున కీడ్చుకొని పోయిన నేను హతాశుండనై యిట్లువిలపించుచు నిలుసేరితిఁ దల్లీ! యని యతండు మఱింత ఘోరంబుగా వాపోయిన.

గీ. అతఁడు పలికిన పలుకుల నాలకించి
నయనయుగళిని మోడ్చి "హా నాథ" యనుచుఁ
దూలి నేలను గూలె సతీలలామ
మొదలు నఱికిన యనఁటినున్నోక పోలె.

గీ. కటకటా! దైవ మెంత నిష్కరుణ మొక్కొ
సారసంసారవిషయవిస్తారసుఖము
ఒసఁగ రుచి పూర్తిగా నెఱుంగని కుమారి
నిలకుఁ బెడఁబాపె నేమననేమికలదు.

గీ. ఇట్లు కన్పట్టు నీ జగద్వృత్తమెల్లఁ
జిత్రవర్ణసుగంధమంజిమము తోడ
విచ్చివిచ్చని విరికన్నె వృంత మెడలి
తొరఁగఁ బవనుండు వీచుఁ దుందుడు కదేమొ?

గీ. వలపుఁ జెలికాని మృదుకరస్పర్శనాది
కముల సుఖియించు చిన్నారి కలువకన్నె
నగవుపఱచును ఖరకరాహతులఁ జండ
కరుఁడు కారణమేమొ యెవ్వరికి, యెఱుక?

గీ. లలితబిసవల్లికాహారకలన బ్రదుకు
నితర దుర్వృత్తితే కమాయికమరాళి
బడలుపడ దానిఁ జీకాకుపఱచు ఘనుఁడు
ఘనత గల్గుట యతని కక్కుతన నేమొ.

క. మృతిఁ గనెఁ బతి యను వాక్యము
శ్రుతిఁ శూలాహతిగ సోఁక సుశ్లోక పతి
వ్రత ప్రణయలీనమానస
మృత మయ్యెను జగతి నిట్టి మెలఁతలు కలరే?

గీ. తీరుతొలఁగిన మేల్మి బంగారుబొమ్మ
పోలెఁ గూలిన మల్లిక లీల లెంచి
వరవసంతుని బెడిదంపువార్తను విని
అచటివారెల్ల నిశ్చేష్టులైరి వసట.

మ. పతియుఁ దత్సతియుఁ మృతింగనుటఁ దద్వార్తాసంప్రా
ప్తిచే శతధాభిన్నములై మనఃఫలకముల్ స్వాస్థ్యంబుఁ గోల్పో
యిదు|స్థితిఁ దూలఁ వగకూరి మందిరివ్యథాంధీభూతచేతస్కు
లా|సతిబంధుల్ తరుణీమణీగుణయశస్సంపత్తి నగ్గించుచున్.

శా. అమ్మా మల్లిక! నీవు నేఁడు శుభమస్తంచున్ గడున్ భక్తిమై
సమ్మోదమ్మున నోమునోఁచఁ గనువాంఛన్ వచ్చియయ్య
య్యో మే|మిమ్మాడ్కిన్ నినుఁగోలుపోయి వగచే నిట్లాడు
మంచెప్ప స్వా|ప్నమ్మందైన నెఱుంగమైతిమిగదే నాతల్లి
సాధ్వీమణీ!

చేతులారంగ నాటిన చిన్నితీవె
నాటుకొని కోమలముగ నానాటికెదిగి
తేటి పుష్పించువేళకుఁ ద్రెంపి వైచెఁ
గటకటా! దైవమున కెంత కటికిమనసొ.

గీ. నీవు నోఁచిననోములుం నీ సతీత్వ
గరిమ యే యేటఁ గలసెనే గన్నతల్లి!
పతివియోగాగ్నిసంతాపవితతదావ
దగ్ధలలితతనూలతాత్వము ఘటిల్లె.

గీ. తగినదాంపత్య మని మిమ్ముఁ దలఁచి ముదము
నందుచుంటిమి, కోరిక లలమికొనఁగ
పడఁతి! నేఁటికి నాశాప్రవాహజలము
లారె నీ మృతియను నిదాఘార్తిఁ జేసి.

వ. అనుచు ననేకప్రకారంబుల శోకించుచు.

శా. చింతాదంతురితాంతరంగలగుహంసీయానలుక్ మల్లికా
కాంతాకాలమృతిప్రమాదభవదుఃఖక్లాంతచేతస్కులై
వంతన్ వందురు బంధువర్గమునిఁకన్ వైకార్య మెట్లంచు న
త్యంతంబాకులపాటునన్ దలఁచుచున్నంతన్ హితాద్రీతిగన్

క. ముసిముసి నగవుల పసతోఁ
గసుగందని మోముతో నెకాయెకినడతో
వెస వచ్చె గేహమున కల
వసంతుఁడు తదీయు లెంతో భ్రాంతిం జూడన్.

గీ. అప్పు డందున్న బందుగు లతనిఁ గౌఁగి
లించుకొని శోకభరత మల్లికవిధంబు
భటుని దుండగమును జెప్ప "భయము వలదు
మూర్ఛనందెను గాఁబోలుఁ బొలఁతి" యనుచు.

చ. తగు నుపచారముల్ సలిపెఁ దత్తరపాటున నవ్వసంతుఁ డే
నొకగతులఁనై ద్యులాసతితనూలతహస్తములంటిచూచియీ
సుగుణకు నీకు నేఁటికి విశుద్ధచరిత్ర! ఋణంబు తీఱె మూ
ర్ఛగనుటకాదుకాదనవసంతుఁడుగుండెలుప్రీలిమ్రాన్పడెన్

వ. నిశ్చేష్టుండై పుడమిం బడి యొకింతన తెలివంది తన సతిం దలఁచి తన యవివేకకృత్యంబు నెంచికొని యతండు విలపించె.

చ. మృదుహృదయా! భవద్ధృదయస్థితి మెఱుంగక మూర్ఖ
భావదుర్మదమున మీఁదుగానక ప్రమాదమొనర్చితినింత
మాత్రకె!ల్లదయిత! శిక్షసేయఁదగునా? క్షమియింపఁగరాద? అ
య్యయో! సుదతి! యిఁకేమి నాకుగతి సువ్రత! నన్విడనాడఁ
బాడియే.

చ. "పతిమృతివార్తవిన్నఁ బయిఁ బ్రాణముతోడను నిల్చునే? పతి
వ్రత" యని నీవు నాఁ డనిన వాక్యము నమ్మక నే భవన్మనో
గతినిఁ బరీక్షసేయఁగఁ గుకల్పనఁ జేసితి, నిన్నుఁ గోలుపో
యితి, నయొ మందభాగ్యుఁడనసీ! కనుఁబాపిని నమ్మ ప్రేయసీ

గీ. మృదులనవనీతసుస్నిగ్ధహృదయ నిన్ను
దారుణాసృతధూర్తవార్తాశతఘ్ని
మ్రుంద నేసిన క్రూరకిరాతకుఁడను
తగినశాస్తి యొనర్చితే తరుణి నాకు.

గీ. నాఁటి కల యీవిషాదాంతనాటకమున
కిందుముఖి! భావగర్భితనాంది యగుట
నెఱుఁగఁ జాలకపోయితి, మొఱకు నైతి
వెడఁగునై కొంప కేఁ జిచ్చుఁ బెట్టుకొంటి.

గీ. కాలునో కాలదో యగ్గికణ మటంచుఁ
బట్టి చూచిన యవివేకి పగిదిఁ బరమ
సాధ్వి! నీ యెడ దుర్బుద్ధిసరణిఁ దలఁచి
తగినఫల మందితిని గదే తలిరుఁబోఁడి.

క. పరమపతివ్రత యని యె
ల్లరు నినుఁ గొనియాడ వినియు లలనామణి! ము
ష్కరుఁడ నయి, పాపినయి, ని
ష్కరుణుఁడనై యిట్లునిన్నుఁ గడపితిఁ గాంతా!

సీ. తెలిసి తెలిసి యెంత తెగువకుదిగితినే
బేలనై మానవతీలలామ!
నావంటి నిర్భాగ్యునకు దక్కుదువె నీవు
నాకూర్మి చక్కదనాలచాన!
క్రూరపరీక్ష నిన్ గోలుపోయితిఁ గదే
ప్రేయసీ! పరమసాధ్వీమతల్లి!
చేతిమీదుఁగ శిరశ్ఛేదమ్ముఁ జేసిన
కరణి యయ్యెనుగదే కలికిమిన్న!

గీ. ముదిత! యెంతటి క్రూరకర్ముఁడనె నేను
యెంతసుకుమార హృదయవే యింతి! నీవు
నిన్ను నంగనేలవిధిదయానిస్వహృదయి
మనల నెడఁబాపె, మన ప్రేమ మంటఁగలిపె.

గీ. చెలువ! బెడిదంపువార్త నీ చెవులు సోఁకఁ
"జనియె నాకన్న మున్ను నా సామి" యనుచుఁ
బరువుపరువున నలసటఁ బరువులెత్తి
నాకమును జేరఁ బోయితో నళిననయన!

గీ. పరమకల్యాణి! నీ పుణ్యపదపరాగ
మెనసి సోఁకిన యంతనే తనకుఁదాన
కదలి వ్రీలదె నాకంబు గవని తలుపు
పేర్మి నెదురురాఁ దైఁగంటి పేరఁటాండ్రు.

స. నిత్యకల్యాణసంగీతపవిత్రత్రిదశప
త్నీసదివ్యఘంటాపథమ్ము లందు
సుకృతపరిపాకశుద్ధమనస్కనిక
దంబసంభరితసుధర్మ యందు

రంభాముఖాప్సరోరమణీమణీరమ
ణీయశృంగారమందిరము లందు
కమనీయసురభిళసుమనోమనోహర
కల్పలతాకుడుంగముల యందు

గీ. మారుతాధూతవీచికావారచలిత
క్రమగాంగేయవారిజోత్కరపరాగ
కలితసలలితగాంగసైకతము లందు
నెమకుచుంటివి కాంచఁబోలు నెలఁత! నన్ను.

చ. హరి హరి నన్నువంటి దురితాత్మునకున్ వియదాపగావిక
స్వరసరసీజసంజనితసారసుగంధమలిమ్లుచానిలో
త్కరసుఖసంగతిం బొరయఁగా ఘటియిల్లునటే తలోదరీ!
పొరపడి యేటికిన్ వెదకఁబోయెదు స్వస్తటినీతటస్థలిన్.

ఉ. కర్ణకఠోరకాలమదకాసరకంధరఘంటికారవా
కర్ణనయోగ్యు నన్మధురగానసముల్లసదప్సరోగృహా
భ్యర్ణతలంబులన్ దివిషదాయతసద్మములఁ గల్పభూజసం
కీర్ణవనంబులన్ వెదకి ఖిన్నత నందగనేల? మానినీ!

క. మృతిఁ గనెఁ బతి యన విని స
న్మతి మోయిఁ బతిననుగమించుమతి మృతిఁగని యో
సతి! స్త్రీలోకమునకు వి
శ్రుతగతి వ్రేసితివి సద్యశోడిండిమముఁ.

గీ. నా యబద్ధంపుమృతియు కర్ణముల సోఁకఁ
జచ్చియును జీవసహితవే చాన! నీవు
ఔర! మృతిఁగన్న నిన్నుఁ గన్నారఁ జూచి
బ్రతికియుండియుఁ జచ్చిన వాఁడ నేను.

గీ. అని వసంతుండు విలపించె నతితరముగఁ
బ్రియసతీవియోగగ్లాని బెండగిల్లి
ఫుల్ల మల్లీసుమముఁ గాల డుల్లఁదన్ని
మఱల నా సుమమున కేఁగు మధుపమట్లు.

ప్ర ణ య కు సు మ ము

చ తు ర్ద శ ము.

క. మృతసతిఁ దొడ నిడుకొని కుం
ఠితమతిఁగడుఁబొగిలియతఁడు డెప్పరమునఁ "నా
సతిఁగలసిమెలసి నేనును
చితదగ్ధుఁడనగుటనాకుచితగతిగాదే?

గీ. ప్రాణపద మగు సతిమేను మేను సోఁక
లీలఁ బవళించు చిత నాకుఁ బూలపాన్పు
పడఁతి నెడఁబాసి నెవ్వగఁ బవ్వళించు
పూలపాన్పైనఁ జితగదా పోల్ప నాకు.

గీ. తగిలె దారవియోగచింతాజ్వరంబు
ప్రబలతాపాన బీటలువాఱె మనము
శకలశకలంబు లయ్యె నిస్సారసుఖము
లేడ? నేనేడ? జగమేడ? నింకమీఁద.

గీ. చితియుఁ జింతయు నను రెంటఁ జితయ మేలు
చిత దహించు నతమ్ము నిర్జీవతనువు
చింత దహియించు నకట! సజీవతనువు
నగునె భరియింపఁ బ్రబలచింతానలంబు.

క. పేర్చుఁడు చిత, సతితోఁ నను
జేర్చుఁడు చిత, బంధులార! చెచ్చెరఁ గొలువిన్
మార్చుఁడు చిత, శోకముఁ జో
కార్చుఁ డుచిత మిద్ది మీకు నరయఁగ నాకున్".

వ. అనుచుఁ బట్టరాని శోకంబున విలపించు నతని బహువిధానునయవాక్యంబుల నూఱడించుచు నతని బంధుగులు.

గీ. పోలఁతి సుఖముగ నింత కాఁపురము సేయు
సుతులఁ గను నంచు నెంచి పొంగితిమి గాని
యిట్టు లగునం చెఱుఁగమైతి మెందు వాన
రాక, ప్రాణము పోక, యెవరికిఁ దెలియు.

వ. తెలిపిన నవ్వసంతుం డత్యంత సంతోషిత స్వాంతుండై పరమపతివ్రత యగు తనసతి పాతివ్రత్యమహాత్మ్యంబునం దన భాగ్యవశంబున జటిరూపంబునం దనను భగవంతుండు సాక్షాత్కరించెనను ముదంబునం బరవశుండై.

క. జటియై నను సతి రక్షిం
చుటకై యిటనుద్భవించెఁ జూఁడి? యీశుఁడహో
జటియాటకేమి యొకపరి
కిటి యైన పరాత్పరుండు కృపగల్గినచోన్.

క. అని "సత్వరగతిజటిలుం
గని మ్రొక్కుదుఁ గాక పరముఁ గరుణామయునేఁ
గొనికొత్తుఁగాక సతిమృతి
యమృతం బొనరింతుఁగాక" యనుకొనుచుఁ జనన్

గీ. ఏలొకో చేతి కుండిక నేలఁ గొట్టి
శకలముల నేఱికొనుచు డింబికను దలఁచి
తలఁచి శోకింపసాగెఁ దత్రత్యజనులు
నా వసంతుఁడు రిచ్చపాటందఁ దపసి.

వ. అంతనవ్వసంతుండు.

మ. కరుణాశీతలసత్కటాక్షముల శోకజ్వాలఁ జల్లార్చి నా
తరుణీ సంసృతి ఘోరవార్ధి తరణిన్ దప్పించు మృత్యుగ్రహో
దరగోళంబుననుండి యీతఁ డనునుత్సాహంబుతో వచ్చితిన్వ
రకర్మందియితంపు నేడ్వఁదొడఁగెన్ వైరాగ్యమెందున్నదో

సీ. తల్లిదండ్రులతోడఁ దనకున్న సంబంధ
గతికి నివాపోదకమ్ము వదలి
ప్రౌఢకాంతాతనూపరిరంభణాదిక
సౌఖ్యమ్ములకు జలాంజలినొసంగి
పుత్త్రమిత్త్రాదిక మోహమ్ము స్నేహమ్ము
లను పాశముల మొదలంటఁ గోసి
బంధుగేహారామపశ్వాదిసంసార
హేతుకసంగంబు నేటఁగలపి

గీ. మమత దిగఁద్రావి దేహాభిమాన మడఁచి
రాగమును రూపుమాపి విరాగి యైన
పురుషునకు నేటి భయశోకములు నిఁకేటి
కామరోషాదు లెయ్యది కాంక్షితంబు.

మ. వసటంగుందివిరాగియున్నఁగ చుచో "వైరాగ్యమేవాభయ"
మ్మను ప్రాజ్ఞోక్తి నిరర్థకంబగుఁగదా? ఆశ్చర్యమా సీతపో
ధనుఁ డల్పంబగుకోండకై యిటు విషాదంబందునన్నెట్లుతా
ననుసీతుం బోనరింపనేర్చునువృథాయాసంబె కాక్షింతయుః

గీ. అని నిరాశను జెందియు నైన నీతని
భావ మెట్టిదో కనుఁగొనవలయుఁదలఁచి
యని వసంతుఁడు జటి కిట్టులనియె నంత
నిజసతీప్రేమనిఘ్నాత్మ నిబ్బరముగ.

సీ. పల్లవారుణసముద్భటజటారింఛోళిఁ
బెంచి, యాశాలతఁ ద్రెంచి తీవు
సలిలకాషాయ వస్త్రముగట్టిగాదట్టి
గట్టి కామముతలమెట్టి తీవు
నిర్మలదేహంబు నిండార భస్మంబుఁ
బూసి మోహముఁ గడఁద్రోసి తీవు
నీవారశాకపత్రావళిభుక్తిగా
నిలిచి లోకమ్మునుగెలిచి తీవు

గీ. యోగివరుఁడవు స్వకృతభోగి వరయు
సిద్ధమతి వీవు మఱియు జితేంద్రియుఁడవు
నిట్టి నీ కింక వలసిన దేమి జగతి
నిట్లు శోకింప జటివరా! హేతువేమి?

చ. అవిరతకామరోషవిషయాదులఁ జిక్కి దురుద్ధరాజవం
జవమున మున్గు మాదృశుల చందమునన్ విలపించె దేటికిన్
వవశమనీష నోజటివరా! యొక మృణ్మయపాత్రకోస మి
ట్టి వికృతి నందనేమిటికి డెందమునన్ గలఁగంగ నేటికిన్.

క. అల్పపుమృత్కుండికకు ది
గుల్పడఁగానేల? మట్టికుండ నిలుచునే
కల్పముల కొలఁది; వగవ న
నల్పమతీ! రాగరహిత! న్యాయమె నీకున్.

వ. అను వసంతునకు సప్పరివ్రాజకుండు.

గీ. పదిరె దెవ్వరివాఁడ వో పశుచువాఁడ!
అప్రతిమము ననేక గుణప్రణయిని
చారురూపిణి జీవనాధారమైన
దిద్ది, యిద్దానిగుణము నీ కేమి యెఱుక?

క. ఈ కుండికపై నెంతగ
నా కుండెనొ ప్రేమ తెలియునా? భుజియింపన్
లేకుండిన సరె, యిది కన
రాకుండిన నిలుపఁజాలఁ బ్రాణము తృటియున్.

గీ. ఓయివేదాంతి! నా కుండికోత్తమంబు
నల్ప మనియెద విదియె నా కతిఘనంబు
ప్రణయపరిణద్ధవస్తు వల్పంబు నధిక
మనెడు భేదము తోఁచునే యాత్మకెపుడు.

గీ. మృణ్మయం బని నిరసించె దేటి కోయి
ప్రేమతత్త్వంబు నెఱుఁగని పిన్నవాఁడ!
మృణ్మయం బైన కాక హిరణ్మయంబె
యైన వెలసమమే ప్రణయాపణమున.

చ. అనుజటికిన్ వసంతుఁడనునార్యభవద్వచనంబమోఘమా
నెనయఁగఁ బ్రేమవస్తువున కెవ్వఁడియత్తను దెల్పనేర్చునే
నను దలపోయ వస్తువు చనన్ బ్రతికార మశక్యమైన య
ష్టనువగునే? వగంబొగుల నట్టి విషాదము కార్యకారియే?

గీ. ఎఱిఁగి యెఱింగియు వితగా
దురపిల్లుట తగునె? యనుచుఁ దుందుడుకు మెయిన్
దుఱతుఁబుఁ బల్కి వసంతుని
గరుణారస మొల్కఁ దపసి కని యిట్లనియెన్.

క. ఏ కార్యమునకు నైనఁ బ్ర
తీకారము తోఁపకున్న దిగ్గురను మనం
బీకార్యము సహజముగద
లోకంబున నరసి చూడ లోకవిధిజ్ఞా.

సీ. స్వర్గపురిం జేరఁ జనియెడు తల్లిదం
డ్రులకయి వగచు తనూభవుండు
తమకు దూరగుఁడయి తరలిపోయెడు కూర్మి
తనయునకై కుందు తల్లిదండ్రు
లేక శరీరమ ట్లునసియుఁ దనుఁ బాయు
భర్తకై శోకించు పరమసాధ్వి
తనకు నర్ధాంగియై తనరియుఁ గడచను
పడఁతికై విలపించు ప్రాణవిభుఁడు.

గీ. లేదు నగవునఁ బ్రతికారలేశమనుటఁ
దెలియమిని నగచెద రంచుఁ దలఁతువొక్కొ?
యెఱుగుదురు వారు నొక్కింత సృష్టితెఱఁగు
యెఱుక యే శోకకారణ మింత కరయ.

వ. అట్టి వారల రీతిఁ గాక నేన యీ కుండిక దృఢత్వముం బరీక్షించుతలంపున నేలం గొట్టి పోనడచితిఁ గాన సంతాపంబు నాకుఁ గడుంగడు నధికంబన వసంతుండు కనుల నీరునించి మహాత్మా! తానే ప్రియవస్తువును నశింపఁజేసికొన్నప్పు, డను తాపంబునకు మేరలేదు; అయిన నదియగదా యజ్ఞానంబు.

క. భ్రమమున మున్గి ప్రపంచ
క్రమ మెఱుఁగక నగచు టంతెకాక జటీంద్రో
త్తమ! “యద్దృశ్యం తన్న
శ్య” మనఁగ వినలేదె మనము సారెకు శ్రుతులన్.

గీ. అదియునుం గాక ప్రియ మప్రియంబు నెందు
ప్రాగ్భవీయంబు లైన కర్మముల వలస
నంతనంతను ఘటిల్లు నంతెకాని
పురుషుం డెవ్వండు పొసరింపం బూర్ణహృదయ!

క. అను పల్కుల కల్లన నగి
యనువందంగ ననె జటీశుం డగునగునోయీ
యనుతాపం బజ్ఞానజ
మను నీ వచనంబు సత్య మది యెట్లున్నన్.

గీ. తాను చీంకటిలో మున్గి తడవికొనుచు
దీప మొకనికిం జూపింప దివురు వాని
భాతి నీ వేము వేదాంతవాక్యములను
నాకుం జెల్పుటమాత్ర మెంతయును వింత.

చ. జటివరుం డట్లు పల్కిన వసంతుడు స్వాంతముపల్లవింప ను
త్కటమగుభక్తి నాతనిపదంబులవ్రాలి "మహానుభావ! యీ
అట ఘటిల్లె నాకు నచిరంబుగం దావకబోధవాక్యసం
ఘటనంగ నర్గ్యతార్థతయుం గల్గెం దరించితిదుఃఖవారిధిన్.

క. నా వాక్యమ్ములనను వి
ద్యావిదుఁ బొనరించి తీవు తత్త్వార్థవిదే
శా! వదలె మోహపాశము
లేవలనను లేదు దుఃఖ మీపయినాకున్.

క. కరుణించి యింకఁ బయినెది
కరణీయము ? సచ్చిదాత్మఁ గనుఁగొన వెర వే
కరణిని సిద్ధించునో నా
కెరవుగఁ దన్మార్గ మింత యెఱిఁగింపఁగదే.

వ. అనుచుఁ బ్రార్థనమ్ముసేయు వసంతకుమారు నను
గ్రహించి సంయమీశ్వరుండు.

గీ. దుఃఖ నిశితహలంబున దున్నఁబడి స
మగ్ర వస్తు వివేక రసావసేక
మెనసి నీ చిత్తసీమ యిప్డనువుపడియె
సత్యసుఖదంబు జ్ఞానబీజంబు నాట.

గీ. విషయసుఖములకై సుంత వేడ్కఁగొనక
పరమునను నిల్పు మనము సుస్థిరముగాఁగఁ
దివిరి కననేర్తు వవల జ్యోతిస్స్వరూపు
స్వప్రకాశుఁ జిదానందు సర్వమయుని.

గీ. శోకసులభంబు వైరాగ్య సుఖము, దానఁ
బొందఁగావచ్చు నవ్వల ముక్తిపదము
దాని నటులుంచి ప్రథమకర్తవ్య మింకఁ
దెలిసికొనవోయి వివరింతుఁ దేటపడఁగ.

క. వైరాగ్యబీజ భూతం
బారయనీనారియగుటనా సతి నిన్నుం
జేరిచి యీ నిర్వేదపు
భారముతోలఁగింతు సుఖముపడయుము సతితోన్

వ. అనిన నవ్వసంతుండు.

గీ. శుద్ధచారిత్ర నిర్వాణ సుఖముఁదప్ప
లవము నేఁ గోరనింకఁ గళత్ర పుత్రి
మిత్ర సంబంధి సుఖము నేమాత్రమేని
రాజ్యమే నొల్ల నొల్ల స్వారాజ్యమేని.

చ. దరి కెగఁబ్రాఁకు వానికి నిదానముగాఁ గరమూఁతయిచ్చియు
ద్ధరణ మొనర్పకే యదయతన్ జలధిం బడఁద్రోయురీతి నో
పరమమునీంద్ర! సంసరణబాధలనుండితరింపనున్న నన్ । మఱి
లసథోగతింబొరయుమాయనన్యాయమెమిమ్ముబోంట్లకున్?

క. తలఁపఁగ సంసృతిబంధం
బులఁ దగిలి కృశించు మూఢపురుషుండు యుగం
బులకొలఁది మనినఁ గనుఁగొనఁ
గలఁడే పరమాత్మఁ గాంచఁ గలఁడే ముక్తిన్.

క. అని ప్రశ్నించు వసంతుని
మనమునఁ గల సంశయముల మహాత్ముఁడుమ
న్ననఁ దీర్చి జ్ఞానాంకుర
మును నాటెఁ దదీయచిత్తభూమిన్ బిదపన్.

క. జనకుఁడు కుటుంబి కాఁడె? సంసార మతని
కడ్డమయ్యెనె? జ్ఞానమార్గావలంబి
కెందు నడ్డంబు లేదు; జితేంద్రియుఁడవు
కమ్ము తెలిసి కుటుంబివి కమ్ము పొమ్ము.

చ. అనుచు జటేంద్రుఁ డంత సముదారతమల్లికయున్నచోటికిన్
జని కరుణాకటాక్షములఁ జక్కగఁ జూచిన యంతమాత్రనా
వనితయు నిద్రమేల్కనెడు భంగిఁ జివాలున లేచి యమ్మహా
త్ముని పదపంకజంబులను దోరపుభక్తిని వ్రాలి మ్రొక్కెనన్

క. "నారాయణ" యని మాత్రము
నోరార వచించి యతఁ డనూనమహాత్త్వో
దారత నంతర్ధానము
నారూఢిం జెందెఁ బౌరు లచ్చెరువందన్.

క. మృతిఁగన్న మల్లికాసతి
నితఁ డౌరా యింతలోన నెటు పునరుజ్జీ
విత సల్పె నంచుఁ బౌర
ప్రతతి విత్కరించె యోగబలమెఱుఁగమిచే.

సీ. భయదాబ్ధి నటుచేతఁ బట్టి త్రావఁడె జగ
ద్వంద్యుఁ డొక్కఁడు యోగబలముచేత
సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేసి నిల్పఁడె ఋషి
ప్రవరుఁ డొక్కఁడు యోగబలముచేత
మృతసతీసుతులను బ్రతికింపఁడే తపః
ప్రథితుఁ డొక్కఁడు యోగబలముచేత
వెన్నన కఱకాలఁ గన్నుఁ జూపింపఁడే
ప్రజ్ఞ కొక్కఁడు యోగబలముచేత

గీ. నెంద ఱెందఱో మహనీయు లెన్నొగతులఁ
జూపియుండరె తమ తపశ్శుద్ధి యోగ
బలము, దాని నెఱుంగు ధీబలము లేక
లోకు లేమేమొ యుఱక పల్కుదురు గాక.

గీ. అనృతదుస్సహవార్తామహాతపమున
వాడి వ్రాలిన మల్లికావల్లి జటిల
శేఖరకృపారసామృతసేచనమున
మఱల నెప్పటి యట్లయి వరలె, సంత.

క. సంతోషంబునఁ బొంగి వ
సంతుఁడు తన రమణిఁ జేర్చి సరగున బాహా
భ్యంతరసీమకుఁ దగ న
క్కాంతయుఁ దన రమణుఁ గవిసెఁ గౌతుకమలరన్.

గీ. అప్పుడెల్లరకును తోష ముప్పతిల్లె
మల్లికాకాంత సుఖముండె మది ముదం బె
సఁగ, వసంతునిఁ గూడి; వసంతుఁ గూడి
లీల సుఖముండు నవ్యమల్లికయు బోలె.

సవరణ

పుట.	పంక్తి.	ఒప్పు.
13	13	మాంధిక
,,	16	సిద్ధ
14	16	మవిముక్త
23	7	భావగీతముల్
28	2	పూవునకు
28	4	టరుదు
30	9	చివికి
,,	15	కోర్చును
31	2	విభవ
35	4	ప్రణవ
42	2	సొచ్చినన్
43	12	గతిన్
45	4	రవముల్
,,	10	మహో
47	13	బపనయింప
48	10	యొను
63	7	దానవవహ్ని
66	2	గ్రూర
69	6	కన్నతల్లి